Career and Technical Education

కెరీర్ మరియు సాంకేతిక విద్య

OPPORTUNITY GUIDE

అవకాశాల మార్గదర్శి

2026 - 2027

NORTHWEST ISD
Career & Technical Education

nisdtx.org/cte

CCMR

NORTHWEST ISD
College, Career & Military Readiness

NORTHWEST ISD Career & Technical Education

NORTHWEST ISD Technical · 2 Year Military · 4 Year

NORTHWEST ISD Advanced Placement & Dual Credit

NORTHWEST ISD Adult & Community Education

నార్త్‌వెస్ట్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ CTE: నిజమైనది పొందండి.

నార్త్‌వెస్ట్ ISD CTEలో, ప్రతి విద్యార్థికి నిజమైన విద్యాభ్యాసం, నిజమైన నైపుణ్యాలు మరియు మరెక్కడా లేని విధంగా నిజమైన హైస్కూల్ అనుభవం లభించాలని మేము నమ్ముతాము. బలమైన విద్యాబోధనను, కెరీర్-మనఃపూర్వక విద్యతో సమ్మిళితం చేయడం ద్వారా, మేము విద్యార్థులను నిజంగా భవిష్యత్తుకు సంసిద్ధం చేయడానికై వారికి ఐచ్ఛికాలు మరియు అవకాశాలను విస్తృతపరుస్తాము. తల్లిదండ్రులు, వ్యాపార దిగ్గజాలు మరియు కమ్యూనిటీతో కలిసి, విద్యార్థులందరూ తమ సంపూర్ణ సంభావ్యతను ఆకాంక్షించాలని, కఠినమైన విద్యా మరియు సాంకేతిక నైపుణ్యాలతో పురోగమించాలని, మరియు వాస్తవ ప్రపంచంలో పోటీతత్వ ప్రయోజన అవకాశాన్ని సాధించాల్సిందిగా మేము ప్రోత్సహిస్తాము.

ఆస్పైర్ . అడ్వాన్స్ . అచీవ్ (ఆకాంక్ష . ముందుకెళ్ళడం . సాధన)



కెరీర్ మరియు సాంకేతిక విద్య అవకాశాలకు మార్గాలు

ఆచరణాత్మక అభ్యసనం, క్షేత్ర-ఆధారిత అనుభవాలు, మరియు పరిశ్రమ ధృవీకరణ పత్రాలను సంపాదించుకునే అవకాశాలతో, నార్త్‌వెస్ట్ ISDలోని హై స్కూల్ విద్యార్థులు అధిక గిరాకీ ఉన్న పరిశ్రమలకు అనుగుణంగా ఉండే అనేక రకాల వృత్తి మరియు సాంకేతిక విద్యా (CTE) అధ్యయన కార్యక్రమాల విస్తృత శ్రేణి లేదా ప్రత్యేక అకాడమీల నుండి ఎంచుకోవచ్చు.

9 అకాడమీలు & చదువు యొక్క 13 అదనపు కార్యక్రమాలు

CTE కోర్సులు విద్యార్థుల సాధారణ షెడ్యూళ్ళలో భాగంగా ఉంటాయి మరియు వీటిని క్రీడలు, లలిత కళలు, మరియు డ్యూయల్ క్రెడిట్ తరగతులతో పాటుగా తీసుకోవచ్చు—తద్వారా వారు భవిష్యత్తుకు సిద్ధమవుతూనే తమ అభిరుచులను కొనసాగించడానికి వీలు కలుగుతుంది.

NORTHWEST ISD Career & Technical Education

అకాడమీ సమాచారం మరియు CTE కోర్స్ స్థాయిలు 2

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరులు
జంతు శాస్త్రము* 4
అప్లైడ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్* 5
మొక్కల శాస్త్రము* 6

ఆర్కిటెక్చర్ మరియు నిర్మాణం
ఆర్కిటెక్చరల్ డిజైన్ 8
నిర్మాణ అకాడమీ 9

కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్స్
క్రియేటివ్ మీడియా ప్రొడక్షన్ అకాడమీ 11
డిజైన్ మరియు మల్టీమీడియా కళలు* 12
డిజిటల్ కమ్యూనికేషన్లు* 13

వ్యాపారం, మార్కెటింగ్ మరియు ఫైనాన్స్
బిజినెస్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అకాడమీ 15
వ్యాపార నిర్వహణ* 16

చదువు మరియు శిక్షణ
తొలి అభ్యసనం* 18
బోధన మరియు శిక్షణ* 19

ఇంజనీరింగ్
STEM అకాడమీ 21

హెల్త్ సైన్స్
బయోమెడికల్ సైన్సెస్ అకాడమీ 23
ఆరోగ్య శాస్త్రాలు* 24

ఆతిథ్యం మరియు పర్యాటకం
పాకశాస్త్ర కళలు మరియు ఆతిథ్య అకాడమీ 26

మానవ సేవలు
కాస్మెటాలజీ అకాడమీ 28
కుటుంబం మరియు కమ్యూనిటీ సేవలు* 29

సమాచార సాంకేతిక పరిజ్ఞానము
ప్రోగ్రామింగ్ మరియు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి* 31

తయారీ రంగం
అధునాతన తయారీ రంగం* 33

రవాణా, పంపిణీ మరియు లాజిస్టిక్స్
విమానయానం మరియు ఏరోనాటిక్స్ అకాడమీ 35
రవాణా, ఆటోమేషన్ మరియు లాజిస్టిక్స్ అకాడమీ - ఆగస్టు 2027లో ప్రారంభం . 36

పరిశ్రమ ధృవీకరణ పత్రాలు 37

ఇంటర్న్ భాగస్వాములు 38-39

వివక్షా రహితమైన నోటీసు 40

*సమీకృత హై స్కూళ్ళంటిలో లభ్యం

అకాడమీ సమాచారము

అకాడమీలో ప్రవేశ నమోదు కోసం ఎవరు అభ్యర్థించవచ్చు?

కొత్తగా 9వ గ్రేడ్ లోనికి ప్రవేశించే విద్యార్థులు డిస్ట్రిక్ట్ లోని ఏదైనా అకాడమీలో లేదా ఎర్లీ కాలేజ్ హైస్కూల్‌లో ప్రవేశ నమోదు కోసం అభ్యర్థించవచ్చు. ఫెసిలిటేటర్ ఆమోదంతో, NISDకి కొత్తగా వచ్చే 10వ గ్రేడ్ విద్యార్థులను లేదా వారు అభ్యర్థిస్తున్న అకాడమీ ఉన్న క్యాంపస్‌లోనే ఇప్పటికే చదువుకుంటున్న విద్యార్థులను అకాడమీలు చేర్చుకోవచ్చు. *విద్యార్థులు తమ జూనియర్ మరియు సీనియర్ సంవత్సరాల్లో హాజరు కావడానికి 10వ గ్రేడ్ లో కాస్మెటాలజీ అకాడమీలో ప్రవేశ నమోదు కోసం అభ్యర్థిస్తారు.

నా స్థానిక క్యాంపస్‌లో లేని అకాడమీకి నేను హాజరు కావాలనుకుంటే ఏమి చేయాలి?

మీరు ఏ అకాడమీలో పాల్గొనడానికి అంగీకరించబడ్డారో, ఆ అకాడమీ క్యాంపస్‌కు బదిలీ అయ్యే అవకాశం మీకు ఉంటుంది, మరియు అదే మీ స్థానిక క్యాంపస్ అవుతుంది.

నేను అకాడమీలో చేరడానికి బదిలీ కావాలనుకుంటే, డిస్ట్రిక్ట్ రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుందా?

అవును, సాధారణ స్కూల్ వేళల్లో స్కూలుకు రానుపోను బస్సు రవాణా సౌకర్యం కల్పించబడుతుంది.

బైరాస్ నెల్సన్ హై స్కూల్

- బయోమెడికల్ సైన్సెస్ అకాడమీ
- పాకశాస్త్ర కళలు మరియు ఆతిథ్య అకాడమీ

V.R. ఈటన్ హై స్కూల్

- విమానయానం మరియు ఏరోనాటిక్స్ అకాడమీ
- బిజినెస్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అకాడమీ

నార్త్‌వెస్ట్ హై స్కూల్

- నిర్మాణ అకాడమీ
- కాస్మెటాలజీ అకాడమీ
- క్రియేటివ్ మీడియా ప్రొడక్షన్ అకాడమీ
- STEM అకాడమీ

జేమ్స్ ఎం. స్టీల్ ఎర్లీ కాలేజ్ హై స్కూల్

- ఎర్లీ కాలేజ్ హై స్కూల్

2027 శరదృతువులో ప్రారంభం: డేవిస్ హై స్కూల్

- రవాణా, ఆటోమేషన్ మరియు లాజిస్టిక్స్ అకాడమీ

కెరీర్ మరియు కోర్సు స్థాయి చిహ్నాలు

కెరీర్ అవగాహన

CTE స్థాయి 1: పని గురించి నేర్చుకోవడం

అందుబాటులో ఉన్న వివిధ రకాల కెరీర్లు మరియు సెకెండరీ అనంతర విద్య యొక్క పాత్రపై అవగాహన కల్పించడం; విద్యార్థుల ఐచ్చికాలను విస్తృతపరచడం.

కెరీర్ అన్వేషణ

CTE స్థాయి 2: పని గురించి నేర్చుకోవడం

విద్యార్థులకు ప్రేరణ కల్పించేందుకు మరియు హై స్కూల్, సెకెండరీ అనంతర విద్యలో నిర్ణయాలు తీసుకోవడానికి వారికి సహాయపడేందుకు కెరీర్ అవకాశాలు మరియు సెకెండరీ అనంతర విద్య గురించి ఆరా తీయడం.

కెరీర్ తయారీ


CTE స్థాయి 3: పని ద్వారా నేర్చుకోవడం

కెరీర్లు మరియు సెకెండరీ అనంతర విద్యలో విజయం సాధించడానికి అవసరమైన పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించే ఆచరణాత్మక అనుభవం ద్వారా అభ్యసించినదాన్ని అన్వయించుకోవడం.

కెరీర్ శిక్షణ

CTE స్థాయి 4: పని కోసం నేర్చుకోవడం

నిర్దిష్ట వృత్తుల శ్రేణిలో ఉపాధి మరియు/లేదా సెకెండరీ అనంతర విద్య కోసం శిక్షణ తీసుకోవడం.



Agriculture, Food, and Natural Resources

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరులు

- జంతు శాస్త్రము
- అప్లైడ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్
- మొక్కల శాస్త్రము

జంతు శాస్త్రము

జంతువుల శాస్త్రం, పరిశోధన మరియు వ్యాపారాన్ని అధ్యయనం చేయడం. నివారక ఔషధం, అధునాతన చికిత్సా పద్ధతులు మరియు గాయాల చికిత్సను ఉపయోగించి వైవిధ్య జంతు పరిశ్రమలలో పనిచేసే నైపుణ్యాలను పొందడం. FFA నాయకత్వం మరియు పోటీ అవకాశాలు, పరిశ్రమ ధృవీకరణ ఐచ్చికాలు, మరియు స్థానిక పశువైద్య క్లినిక్‌లో ఇంటర్న్‌షిప్ అనుభవం పొందడం.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరుల సూత్రాలు (1 క్రెడిట్)

ఈ పరిచయ కోర్సులో, నాయకత్వ అభివృద్ధి (FFA), వృక్ష శాస్త్రం, జంతు పరిశ్రమ, ఆహార సాంకేతికత మరియు వ్యవసాయ యంత్రపరికరాలు వంటి రంగాలలో అనుభవాల ద్వారా వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న వైవిధ్యమైన వృత్తి అవకాశాల గురించి విద్యార్థులు నేర్చుకుంటారు. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

పశుపోషణ మరియు కోళ్ళ ఉత్పాదన (1 క్రెడిట్)

విద్యార్థులు పశువులు మరియు కోళ్ల ఆరోగ్యం మరియు పోషణ, పునరుత్పత్తి మరియు నిర్వహణ గురించి అన్వేషిస్తారు. పశువులను మదింపు చేయడం, జాతులు, మేత రకాలు మరియు మేత పద్ధతులు, బ్రీడింగ్ నూతన ఆవిష్కరణలు మరియు జంతు నిర్వహణ గురించి విద్యార్థులు నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు. ఈ తరగతిలో సజీవ జంతువులను ఉపయోగించవచ్చు.

పశువైద్య వినియోగాలు (1 క్రెడిట్)

ఈ కోర్సు పశువైద్య శాస్త్ర రంగానికి సంబంధించిన భావజాలములు మరియు నైపుణ్యాలకు ఒక ఆచరణాత్మక పరిచయంగా ఉంది. విద్యార్థులు చిన్న మరియు పెద్ద జంతువుల ఆరోగ్యం, పోషణ మరియు సురక్షిత నిర్వహణ, అలాగే శస్త్రచికిత్స సన్నాహాలు, టీకాల తయారీ మరియు ఇంజెక్షన్ చేసే పద్ధతి, ఇంకా జంతువుల శరీర నిర్మాణం, దైహిక శాస్త్రం మరియు అంటువ్యాధులకు సంబంధించి వైద్య పరిభాషలో సామర్థ్యాలను వృద్ధి చేసుకుంటారు. నైపుణ్యాభివృద్ధి కోసం ఈ తరగతిలో సజీవ జంతువులు ఉపయోగించబడతాయి.

సర్టిఫికేషన్ : ఎలాంకో పశువైద్య సంబంధిత వినియోగాలు

అధునాతన జంతు శాస్త్రము (1 క్రెడిట్)

విద్యార్థులు వివిధ సందర్భాలలో తమ పరిజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను నేర్చుకొని, పటిష్టపరచుకొని, అన్వయించుకొని, బదిలీ చేసుకుంటారు. ఈ కోర్సు, క్షేత్ర మరియు ప్రయోగశాల అనుభవం ద్వారా జంతు శాస్త్రంలోని మానవ, శాస్త్రీయ మరియు సాంకేతిక సంబంధిత అంశాల మధ్య గల సంబంధాన్ని పరిశీలిస్తుంది. విద్యార్థులు తప్పనిసరిగా 40% ప్రయోగశాల మరియు క్షేత్రస్థాయి పని అవసరాన్ని పూర్తి చేయాలి. ఈ కోర్సు హై స్కూల్ సైన్స్ పట్టభద్రత అవసరాలను సంతృప్తి పరుస్తుంది మరియు వెయిటెడ్ GPA గణనలో చేర్చబడుతుంది.

సర్టిఫికేషన్ : జంతు శాస్త్రానికి సంబంధించి ఎలాంకో ప్రాథమికాంశాలు

లేదా

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరుల సూత్రాల అభ్యసనం [ఇంటర్న్‌షిప్] (2 క్రెడిట్‌లు)

విద్యార్థులు తమ పరిజ్ఞానం మరియు నైపుణ్యాల యొక్క పర్యవేక్షణాత్మక ఆచరణను అన్వయింపు చేసుకునేలా ఈ కోర్సు రూపొందించబడింది. ప్రాక్టికమ్ అనుభవాలు, వాటి స్వభావం మరియు స్థాయికి తగినట్లుగా, ఉద్యోగం, స్వతంత్ర అధ్యయనం, ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్‌లు లేదా ప్రయోగశాలలు వంటి వివిధ ప్రదేశాలలో జరగవచ్చు.

సర్టిఫికేషన్ : ధృవీకృత వెటరినరీ అసిస్టెంట్, లెవెల్ 1

జంతు శాస్త్రం గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై మా వ్యవసాయం, ఆహారం, మరియు సహజ వనరుల మార్గాల వీడియోను చూడండి!

అప్లైడ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్

కంప్యూటర్-సహాయక డిజైన్ సాఫ్ట్‌వేర్ మరియు అధునాతన వెల్డింగ్ పద్ధతులను ఉపయోగించి లోహ కళా ప్రాజెక్టులు మరియు వ్యవసాయ పరికరాలను రూపకల్పన చేసి తయారుచేయడం. FFA నాయకత్వం మరియు పోటీ అవకాశాలు, పరిశ్రమ ధృవీకరణ ఐచ్ఛికాలు, మరియు క్యాంపస్ వర్క్‌షాప్ యొక్క అన్ని అంశాలనూ నిర్వహించడం.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరుల సూత్రాలు (1 క్రెడిట్)

ఈ పరిచయ కోర్సులో, నాయకత్వ అభివృద్ధి (FFA), వృక్ష శాస్త్రం, జంతు పరిశ్రమ, ఆహార సాంకేతికత మరియు వ్యవసాయ యంత్రపరికరాలు వంటి రంగాలలో అనుభవాల ద్వారా వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న వైవిధ్యమైన వృత్తి అవకాశాల గురించి విద్యార్థులు నేర్చుకుంటారు. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

వ్యవసాయ యాంత్రిక పద్ధతులు మరియు లోహ సాంకేతికతలు (1 క్రెడిట్)

ఈ ప్రయోగాత్మక ప్రయోగశాల ఆధారిత కోర్సు, భద్రతా పద్ధతులు, పనిముట్ల వాడకం, వడ్రంగి పని, వెల్డింగ్, ప్లంబింగ్, కాంక్రీట్ మరియు ఎలక్ట్రికల్ వైరింగ్ వంటి అనువర్తిత వ్యవసాయ ఇంజనీరింగ్ కెరీర్ కోసం అవసరమైన ప్రాథమిక నైపుణ్యాల కోసం విద్యార్థులను సిద్ధం చేస్తుంది. విద్యార్థులు AWS వెల్డింగ్ ధృవీకరణ కోసం అవసరమైన నైపుణ్యాలను సాధించే దిశగా కృషి చేస్తారు.

వ్యవసాయ పరికరాల డిజైన్ మరియు ల్యాబ్ తో ఫ్యాబ్రికేషన్ (2 క్రెడిట్లు)

ఈ ప్రాజెక్ట్-ఆధారిత కోర్సు, యాంత్రిక వ్యవసాయ రంగంలో కెరీర్ కు అవసరమైన పరిజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులకు సహాయపడుతుంది. విద్యార్థులు వ్యవసాయ పరికరాల ప్రాజెక్టులను డిజైన్ చేసి, తయారు చేయడానికి అగ్రికల్చర్ మెకానిక్స్ మరియు మెటల్ టెక్నాలజీలో నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగిస్తారు.

సర్టిఫికేషన్స్ : AWS (అమెరికన్ వెల్డింగ్ సొసైటీ) సర్టిఫైడ్ D9.1 షీట్ మెటల్ వెల్డర్

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరుల సూత్రాల అభ్యసనం [ఇంటెర్న్‌షిప్] (2 క్రెడిట్‌లు)

విద్యార్థులు తమ పరిజ్ఞానం మరియు నైపుణ్యాల యొక్క పర్యవేక్షణాత్మక ఆచరణను అన్వయింపు చేసుకునేలా ఈ కోర్సు రూపొందించబడింది. ప్రాక్టికమ్ అనుభవాలు, వాటి స్వభావం మరియు స్థాయికి తగినట్లుగా, ఉద్యోగం, స్వతంత్ర అధ్యయనం, ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్‌లు లేదా ప్రయోగశాలలు వంటి వివిధ ప్రదేశాలలో జరగవచ్చు.

అనువర్తిత వ్యవసాయ ఇంజనీరింగ్ గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై మా వ్యవసాయం, ఆహారం, మరియు సహజ వనరుల మార్గాల వీడియోను చూడండి!



మొక్కల శాస్త్రము

వివిధ రకాల మొక్కలు మరియు పువ్వులను ఉపయోగించి వినూత్నమైన కళను రూపొందించి, సృష్టించడం. మొక్కలు మరియు ఇతర జీవుల శాస్త్రం, పరిశోధన మరియు వ్యాపారంపై దృష్టి సారించడం. FFA నాయకత్వం మరియు పోటీ అవకాశాలు, పరిశ్రమ ధృవీకరణ ఐచ్చికాలు, మరియు ఫుల్-సర్వీస్ ఫ్లోరల్ స్టూడియో మరియు గ్రీన్‌హౌస్ యొక్క అన్ని అంశాలనూ నిర్వహించడంలో అనుభవం.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరుల సూత్రాలు (1 క్రెడిట్)

ఈ పరిచయ కోర్సులో, నాయకత్వ అభివృద్ధి (FFA), వృక్ష శాస్త్రం, జంతు పరిశ్రమ, ఆహార సాంకేతికత మరియు వ్యవసాయ యంత్రపరికరాలు వంటి రంగాలలో అనుభవాల ద్వారా వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న అద్భుతమైన వృత్తి అవకాశాల గురించి విద్యార్థులు నేర్చుకుంటారు. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

ఉద్యానవన శాస్త్రము (1 క్రెడిట్)

ఈ ఆచరణాత్మక కోర్సు, ప్రధానంగా అలంకరణ, వినోదం మరియు సౌందర్య ఆవశ్యకతల కోసం ఉపయోగించే ఉద్యానవన మొక్కలను ఉత్పత్తి చేయడానికి, ప్రాసెస్ చేయడానికి మరియు మార్కెట్ చేయడానికి విద్యార్థుల్ని తయారు చేస్తుంది.

సర్టిఫికేషన్ : BASF మొక్కల శాస్త్రము

గ్రీన్‌హౌస్ కార్యకలాపాలు మరియు ఉత్పత్తి (1 క్రెడిట్)

గ్రీన్‌హౌస్ ఉత్పాదనా పద్ధతులు మరియు విధానాలపై విద్యార్థుల అవగాహనను వృద్ధి చేయడానికి ఈ కోర్సు రూపొందించబడింది. ఆహార మరియు అలంకరణ మొక్కల ఉత్పత్తికి సంబంధించిన సాధారణ ఉద్యానవన నిర్వహణ పద్ధతులపై విద్యార్థులు పరిజ్ఞానాన్ని పొందుతారు. స్కూల్ గ్రీన్‌హౌస్‌లో పనిచేసే అవకాశం విద్యార్థులకు లభిస్తుంది.

లేదా

పుష్పాలంకరణ డిజైన్ I (1 క్రెడిట్)

పుష్పాలంకరణకు సంబంధించిన మెళకువలను గుర్తించి, ప్రదర్శించే సామర్థ్యాన్ని విద్యార్థులలో పెంపొందించడంతో పాటు, పుష్ప సంస్థల నిర్వహణపై అవగాహనను అభివృద్ధి చేయడానికి ఈ కోర్సు రూపొందించబడింది. ఈ కోర్సు, లలిత కళల కొరకు గ్రాడ్యుయేషన్ ఆవశ్యకతలను సంతృప్తిపరుస్తుంది.

ధృవీకరణలు: టెక్సాస్ ఫ్లోరిస్ట్స్ అసోసియేషన్ నాలెడ్జ్ బేస్ మరియు లెవెల్ 1

అధునాతన పుష్పాలంకరణ డిజైన్ (1 క్రెడిట్)

ఈ కోర్సులో, విద్యార్థులు పుష్పాలంకరణ డిజైన్ 1లో నేర్చుకున్న పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను మరింతగా వృద్ధి చేసుకుంటారు. ప్రత్యేకత గల డిజైన్లు మరియు ప్రత్యేక వేడుకల ప్రణాళికపై దృష్టి సారిస్తూ, మరింత అధునాతనమైన ఫ్లోరల్ డిజైన్ భావజాలములు పరిచయం చేయబడతాయి. క్యాంపస్ యందు పూర్తిస్థాయి పుష్పాలంకరణ డిజైన్ స్టూడియోలో పనిచేసే అవకాశం విద్యార్థులకు లభిస్తుంది.

సర్టిఫికేషన్ : టెక్సాస్ ఫ్లోరిస్ట్స్ అసోసియేషన్ లెవెల్ 2

మరియు/లేదా

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరుల సూత్రాల అభ్యసనం [ఇంటర్న్‌షిప్] (2 క్రెడిట్‌లు)

విద్యార్థులు తమ పరిజ్ఞానం మరియు నైపుణ్యాల యొక్క పర్యవేక్షణాత్మక ఆచరణను అన్వయింపు చేసుకునేలా ఈ కోర్సు రూపొందించబడింది. ప్రాక్టికమ్ అనుభవాలు, వాటి స్వభావం మరియు స్థాయికి తగినట్లుగా, ఉద్యోగం, స్వతంత్ర అధ్యయనం, ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్‌లు లేదా ప్రయోగశాలలు వంటి వివిధ ప్రదేశాలలో జరగవచ్చు.

Architecture and Construction

ఆర్కిటెక్చర్ మరియు నిర్మాణం

- ఆర్కిటెక్చరల్ డిజైన్
- నిర్మాణ అకాడమీ

ఆర్కిటెక్చరల్ డిజైన్

వివిధ రకాల భవనాల శ్రేణి కోసం నిర్మాణ డాక్యుమెంట్లను ఊహించడం, డిజైన్ చేయడం మరియు రూపొందించడం. కంప్యూటరైజ్డ్ ఆర్కిటెక్చరల్ మరియు ఇంటీరియర్ డిజైన్ అంశాలతో కూడిన సమగ్ర పోర్ట్‌ఫోలియోను అభివృద్ధి చేయడం. డ్రాఫ్టింగ్ నైపుణ్యాలను పొందడం, ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకుని, అన్వయించుకోవడం మరియు ఇండస్ట్రీ ధృవీకరణలను సంపాదించడం.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

ఆర్కిటెక్చర్ సూత్రాలు (1 క్రెడిట్)

ఈ కోర్సు ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ మరియు కన్స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ రంగాలపై ఒక అవలోకనాన్ని అందిస్తుంది. విద్యార్థులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటారు, కెరీర్ అవకాశాలను మరియు ఈ పరిశ్రమలో పనిచేయడానికి అవసరమైన నైపుణ్యాలను అన్వేషిస్తారు. అధ్యయనాలలో ప్రాజెక్ట్ ప్రణాళిక, చేతితో-గీయడం, ప్లాన్‌లను చదవడం, సరియైన సామాగ్రిని గుర్తించడం, నమూనాలను తయారు చేయడం మరియు పోర్ట్‌ఫోలియో అభివృద్ధి వంటివి ఉంటాయి. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

ఆర్కిటెక్చరల్ డిజైన్ I (1 క్రెడిట్)

ఈ కోర్సు ఆర్కిటెక్చర్ లేదా నిర్మాణ రంగంలో వృత్తిని చేపట్టడానికి అవసరమైన పరిజ్ఞానం మరియు నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. విద్యార్థులు నివాస మరియు నివాసేతర భవనాలు రెండింటికీ సంబంధించిన డిజైన్, డిజైన్ చరిత్ర, పద్ధతులు మరియు సాధనాల గురించి నేర్చుకుంటారు. ప్రాజెక్టులలో డ్రాయింగులు (చేతితో మరియు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌తో), రెండరింగ్‌లు, సైట్ ప్లాన్‌లు, ఎలివేషన్‌లు, స్కేల్ నమూనాలు మరియు ప్రొఫెషనల్ పోర్ట్‌ఫోలియో ఉంటాయి.

సర్టిఫికేషన్ : ఆటోడెస్క్ రెవిట్ ధృవీకృత వాడుకదారు

ఆర్కిటెక్చరల్ డిజైన్ II (2 క్రెడిట్లు)

ఈ అధునాతన కోర్సు, విద్యార్థులకు మునుపటి జ్ఞానాన్ని పెంపొందిస్తూ వారిని ఒక పనిప్రదేశపు వాతావరణంలో సంలీనం చేస్తుంది. క్లయింట్‌లతో పనిచేయడం, డిజైన్ నిర్ణయాల్ని అర్థం చేసుకొని మదింపు చేయడం, డిజైన్ ప్లాన్‌లు, నమూనాలు మరియు ప్రజెంటేషన్‌లతో కూడిన పెద్ద-స్థాయి CAD ప్రాజెక్టులపై పనిచేయడం వంటివి ఈ అధ్యయనాలలో ఉంటాయి. విద్యార్థులు సమాచారవినిమయ నైపుణ్యాలు, టీమ్‌వర్క్, పని అలవాట్లు వంటి వృత్తిపరమైన మరియు ఉపాధి నైపుణ్యాలను ప్రదర్శిస్తారు, అలాగే వృత్తిపరమైన పోర్ట్‌ఫోలియోను నిర్వహిస్తారు. ఈ కోర్సు ఆర్కిటెక్చరల్ డిజైన్‌పై దృష్టి సారిస్తూ, సుస్థిరమైన డిజైన్‌ను పొందుపరుస్తుంది.

సర్టిఫికేషన్ : ఆటోడెస్క్ రెవిట్ ధృవీకృత వాడుకదారు

ఆర్కిటెక్చర్ కోసం కంప్యూటర్ సహాయతా డ్రాఫ్టింగ్ (1 క్రెడిట్)

ఈ కోర్సు ఆటోడెస్క్ రెవిట్ ద్వారా పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే డ్రాఫ్టింగ్ నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి సారిస్తుంది. డిజైన్ నైపుణ్యాలను పెంచుకోవడానికి, CAD వర్క్‌స్టేషన్ నెలకొల్పడం మరియు సాఫ్ట్‌వేర్ రిబ్బన్లతో పనిచేయడం వంటివి ఈ అధ్యయనంలో ఉంటాయి. విద్యార్థులు సాఫ్ట్‌వేర్‌లో లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, ఒక డ్రాఫ్టర్‌కు ఉండాల్సిన నైపుణ్యాలను సంపాదించుకుంటారు. ఒక ఆర్కిటెక్ట్ యొక్క వృత్తిపరమైన పనిని అనుకరించడానికి, విద్యార్థులు గాంట్ చార్టులు, బబుల్ డయాగ్రామ్‌లు మరియు మరిన్నింటిని ఉపయోగించి పెద్ద-స్థాయి డిజైన్ ప్రాజెక్టులపై పనిచేస్తారు.

సర్టిఫికేషన్ : ఆటోడెస్క్ ఆటోక్యాడ్ ధృవీకృత వాడుకదారు

ఈ అవకాశం గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై మా ఆర్కిటెక్చరల్ డిజైన్ పాత్‌వే వీడియోను చూడండి!

నిర్మాణ అకాడమీ

నార్త్‌వెస్ట్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

భద్రత, నిర్మాణ సాంకేతికత, సాంకేతిక డ్రాయింగులు మరియు బ్లూప్రింట్లను చదవడం వంటి వాటితో సహా నిర్మాణం మరియు భవన నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలలో పరిజ్ఞానాన్ని ఆర్జించడం. కార్పెంటరీ, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ మరియు HVAC లలో ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవడం. పరిశ్రమచే గుర్తింపు పొందిన ధృవీకరణలను సంపాదించడం మరియు సీనియర్ ఇయర్ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా నిపుణులతో కలిసి పనిచేయడం.

అకాడమీ కోర్స్ క్రమం

నిర్మాణపు సూత్రాలు (1 క్రెడిట్)

ఈ పరిచయ కోర్సులో, విద్యార్థులు భద్రతా ప్రమాణాలు, ప్రమాదాలను గుర్తించడం, నిర్మాణ గణితం మరియు కొలతలు, చేతి మరియు విద్యుత్ పనిముట్ల వాడకం మరియు నిర్వహణ, నిర్మాణ డ్రాయింగులను చదవడం, సామాగ్రిని చేపట్టడం, మరియు పని ప్రదేశంలో కమ్యూనికేషన్ వంటి నిర్మాణ పరిశ్రమలో పనిచేయడానికి అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

బిల్డింగ్ మెయింటెనెన్స్ టెక్నాలజీ I (2 క్రెడిట్లు)

భవన మరియు నిర్మాణ రంగంలో వృత్తిని చేపట్టడానికి అవసరమైన పని ప్రదేశపు భద్రతా నిబంధనలు, నిర్మాణ డ్రాయింగులు మరియు వాణిజ్య పత్రాలను చదవడం వంటి పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను ఆర్జించడం విద్యార్థులు కొనసాగిస్తారు. ప్లంబింగ్, ఎలక్ట్రికల్ మరియు సాధారణ నిర్మాణ రంగంలో విద్యార్థులు నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు.

బిల్డింగ్ మెయింటెనెన్స్ టెక్నాలజీ II (2 క్రెడిట్లు)

భద్రతా ప్రమాణాలు; విద్యుత్ సర్క్యూట్లలో భద్రతా పరికరాలు; ఎలక్ట్రికల్ HVAC నిర్వహణలో ఉన్నత నైపుణ్యాలను అందించడానికిగాను ఈ కోర్సు మునుపటి పరిజ్ఞానానికి మరింత పదునుపెడుతుంది. విద్యార్థులు బ్లూప్రింట్‌లను అర్థం చేసుకోవడం; ల్యాంపులు మరియు లైటింగ్ ఫిక్చర్‌లను అమర్చడం; సాధారణ విద్యుత్ టెస్టింగ్ పరికరాలను ఉపయోగించడం మరియు నిర్వహించడం; ఇంకా రాగి, ప్లాస్టిక్ పైపులను అమర్చడం, ఎంచుకోవడం, సిద్ధం చేయడం, కలపడం మరియు వాటికి ఊతం ఇవ్వడం వంటివి నేర్చుకుంటారు.

సర్టిఫికేషన్ : నేషనల్ సెంటర్ ఫర్ కన్స్ట్రక్షన్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (NCCER) కోర్

నిర్మాణ సాంకేతికతలో ప్రాక్టికమ్ [ఇంటర్న్‌షిప్](2 క్రెడిట్లు)

ఈ అధునాతన కోర్సు, విద్యార్థులలో వృత్తిపరమైన, సాంకేతిక మరియు ప్రాజెక్ట్ నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడానికై వారిని పనిప్రదేశపు వాతావరణంలో సంలీనం చేస్తుంది. ఈ కోర్సు అధ్యయనాలలో ప్రాజెక్ట్ కోసం నిర్వహణ ప్రణాళికను రూపొందించడం; ఒక పరిశోధన ప్రాజెక్టుకు వర్తించే కోడ్‌లు, చట్టాలు, ప్రమాణాలు మరియు నిబంధనలను అన్వయింపజేయడం; పరిశోధన, రూపకల్పన మరియు అభివృద్ధికి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడానికి మరియు నిర్ణయాలు తీసుకోవడానికి విమర్శనాత్మక ఆలోచనను ఉపయోగించడం; ప్రాజెక్ట్ బడ్జెట్‌ను రూపొందించడం మరియు ప్రాజెక్టుకు సంబంధించిన ఖర్చుల్ని వివరించడం; మరియు నిర్మాణ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అధునాతన సాంకేతికత, పరికరాలు, సామగ్రి మరియు ప్రక్రియలను ఉపయోగించడం వంటి అంశాలు ఉంటాయి.

ఈ కొత్త అకాడమీ గురించి మరింతగా తెలుసుకోవడానికి మా NISD కస్ట్టక్షస్ అకాడమీ వీడియోలను చూడండి!



Arts, Audio/ Video Technology & Communications

కళలు, ఆడియో/ వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్లు

- క్రియేటివ్ మీడియా ప్రొడక్షన్స్ అకాడమీ
- డిజైన్ మరియు మల్టీమీడియా కళలు
- డిజిటల్ కమ్యూనికేషన్లు

క్రియేటివ్ మీడియా ప్రొడక్షన్స్ అకాడమీ

నార్త్‌వెస్ట్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

బలమైన కంప్యూటర్, టెక్నాలజీ మరియు ఉత్పత్తి నైపుణ్యాలను, అలాగే మౌఖిక మరియు వ్రాతపూర్వక కమ్యూనికేషన్ లో ప్రావీణ్యాన్ని పొందడం. సృజనాత్మకత, ప్రాజెక్టుల లోతు మరియు పరిశ్రమచే గుర్తింపు పొందిన ధృవీకరణలను ప్రదర్శించే సమగ్రమైన పోర్ట్‌ఫోలియోను రూపొందించుకోవడం. ఫ్రెష్‌మన్ అకాడమీ కోర్సును పూర్తి చేసుకున్న తర్వాత, విద్యార్థులు తమ ప్రధాన అంశంగా టీవీ/వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ లేదా గ్రాఫిక్ డిజైన్‌లలో ఒకదానిని ఎంచుకుంటారు.

అకాడమీ ట్రాక్స్ మరియు కోర్సు క్రమాలు

CAREER AWARENESS – LEARNING ABOUT WORK

కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ల సూత్రాలు (1 క్రెడిట్)

ఆడియో/వీడియో ప్రొడక్షన్స్ ట్రాక్	వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీ ట్రాక్	గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్ ట్రాక్
CAREER EXPLORATION – LEARNING ABOUT WORK		
ఆడియో/వీడియో ప్రొడక్షన్స్ I (1 క్రెడిట్)	వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీ I (1 క్రెడిట్)	గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్ I (1 క్రెడిట్)
CAREER PREPARATION – LEARNING THROUGH WORK		
ల్యాబ్ లేదా NHSTV తో ఆడియో/వీడియో ప్రొడక్షన్స్ II (2 క్రెడిట్లు)	ల్యాబ్‌తో వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీ II (2 క్రెడిట్లు)	ల్యాబ్‌తో గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్ II (2 క్రెడిట్లు)
CAREER TRAINING – LEARNING FOR WORK		
ఆడియో/వీడియో ప్రొడక్షన్స్‌లో ప్రాక్టికమ్ లేదా NHSTV (2 క్రెడిట్లు)	వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీలో ప్రాక్టికమ్ (2 క్రెడిట్లు)	గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్ ప్రింట్ షాప్‌లో ప్రాక్టికమ్ (2 క్రెడిట్లు)
లేదా	*లేదా*	*లేదా*

డిజిటల్ డిజైన్ మరియు మీడియా ప్రొడక్షన్స్ (1 క్రెడిట్)

ధృవీకరణలు: అడోబ్ ఫోటోషాప్, ఇలస్ట్రేటర్, InDesign, మరియు ప్రీమియర్ ప్రో

** NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్, 146-151 పేజీలలో కోర్సు వివరణలు మరియు అదనపు కోర్సులను చూడండి.*

CMP అకాడమీ గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై క్రియేటివ్ మీడియా ప్రొడక్షన్స్ అకాడమీ వీడియోను చూడండి!



డిజైన్ మరియు మల్టీమీడియా కళలు

గ్రాఫిక్ డిజైన్ మరియు ఫోటోగ్రఫీ సూత్రాలను నేర్చుకోవడం. ఉత్తేజకరమైన దృశ్య మాధ్యమాల కోసం ప్రకంపనాత్మక ప్రదర్శనలు, లోగోలు, ప్రకటనలు మరియు సాంప్రదాయ కళలను సృష్టించడం. సాంకేతిక నైపుణ్యాలను పొంది, పరిశ్రమచే గుర్తింపు పొందిన ధృవీకరణలను సంపాదించడం. ఉన్నత స్థాయి విద్యార్థులు క్యాంపస్ ఇయర్‌బుక్‌కు సంబంధించిన అంశాలన్నింటినీ డిజైన్ చేసి, రూపొందిస్తారు.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

CAREER AWARENESS – LEARNING ABOUT WORK

కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ల సూత్రాలు (1 క్రెడిట్)

ఈ కోర్సులో ఆడియో మరియు వీడియో ప్రొడక్షన్, గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్, ఇంకా అడోబ్ క్రియేటివ్ క్లౌడ్ అప్లికేషన్‌లను ఉపయోగించే ఫోటోగ్రఫీ సూత్రాలకు సంబంధించిన పరిచయం కూడా ఉంటుంది.

ధృవీకరణలు: అడోబ్ ఫోటోషాప్ మరియు ప్రీమియర్ ప్రో

CAREER EXPLORATION – LEARNING ABOUT WORK

గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్ I (1 క్రెడిట్)

డిజైన్, ప్రకటనలు మరియు మార్కెటింగ్ సూత్రాలను బోధించే ప్రాజెక్టులపై విద్యార్థులు స్వతంత్రంగా మరియు బృందాలుగా పనిచేస్తూ అడోబ్ ఇలస్ట్రేటర్ మరియు ఫోటోషాప్ యొక్క ప్రాథమికాంశాలను నేర్చుకుంటారు. రంగు, కూర్పు, డ్రాయింగ్, టెక్స్చర్, ఫోటో ఎడిటింగ్ మరియు టైపోగ్రఫీ గురించి విద్యార్థులు నేర్చుకుంటారు.

ధృవీకరణలు: అడోబ్ ఫోటోషాప్, ఇలస్ట్రేటర్ మరియు InDesign

లేదా

CAREER PREPARATION – LEARNING THROUGH WORK

వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీ I (1 లేదా 2 క్రెడిట్లు)

ఈ కోర్సు ఫోటోగ్రఫీకి పునాదులను మరియు ప్రాథమిక కెమెరా నిర్వహణను అందిస్తుంది. ఇందులో వివిధ కెమెరా రూపాలను ఉపయోగించడం, ప్రాథమిక ఫోటో కూర్పు, ఫోటోగ్రఫీ శైలుల భావనలు మరియు లైటింగ్ టెక్నిక్‌లు చేరి ఉంటాయి. విద్యార్థులు అడోబ్ అప్లికేషన్ల ద్వారా ప్రాథమిక రీటచింగ్ మరియు ఎడిటింగ్ నేర్చుకుంటారు. విద్యార్థులు ఫోటోగ్రఫీ చరిత్ర, కాపీరైట్ మరియు ప్రాథమిక వ్యాపార పద్ధతుల గురించి పరిజ్ఞానాన్ని పొందుతారు.

సర్టిఫికేషన్ : అడోబ్ ఫోటోషాప్

CAREER TRAINING – LEARNING FOR WORK

వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీ II/ఇయర్‌బుక్ (1 లేదా 2 క్రెడిట్లు)

విద్యార్థులు మునుపటి తరగతిలో ఏర్పరచుకున్న భావనలను మరింతగా అభివృద్ధి చేసుకుంటారు. ఇందులో భాగంగా వారు మరింత అధునాతన కెమెరా సామర్థ్యాలు, ఫోటోగ్రాఫిక్ కంపోజిషన్ భావనలు, మరియు సహజమైన, స్టూడియో మరియు ఆఫ్-కెమెరా ఫ్లాష్ వంటి సంక్లిష్టమైన లైటింగ్ పద్ధతులను నేర్చుకుంటారు. విద్యార్థులు ఫోటోగ్రఫీ బిజినెస్ కోసం మరింత వివరమైన ప్రణాళికలను అధ్యయనం చేసి, సిద్ధం చేసుకుంటారు.

CAREER TRAINING – LEARNING FOR WORK

వాణిజ్యపరమైన ఫోటోగ్రఫీ/ఇయర్‌బుక్ లో ప్రాక్టికమ్ (2 క్రెడిట్లు)

ఈ కోర్సు, తరగతి గది బోధనను వ్యాపార మరియు పారిశ్రామిక ఉద్యోగ అనుభవాలతో సమ్మిళితం చేసే పని-ఆధారిత అభ్యసనంలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశాలను అందిస్తుంది. మారుతున్న పనిప్రదేశానికి అవసరమైన వివిధ నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడమే దీని లక్ష్యంగా ఉంటుంది.

లేదా

CAREER TRAINING – LEARNING FOR WORK

డిజిటల్ డిజైన్ మరియు మీడియా ప్రొడక్షన్ (1 క్రెడిట్)

ఈ కోర్సు, టెక్నాలజీ, కమ్యూనికేషన్ మరియు డిజైన్‌లో విద్యార్థులకు ఇప్పటికే ఉన్న నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తుంది. విద్యార్థులు తమ సృజనాత్మకత, సాంకేతిక సామర్థ్యాలు మరియు భవిష్యత్ విద్యా లేదా కెరీర్ అవకాశాలకు సంసిద్ధతను ప్రదర్శించే ఒక సమగ్ర ప్రాజెక్టును పూర్తి చేయడానికి అధునాతన డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తారు.

డిజైన్ మరియు మల్టీమీడియా కళల గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై మా కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్స్ పాత్‌వేస్ వీడియోను చూడండి!

డిజిటల్ కమ్యూనికేషన్లు

ఆడియో, వీడియో, టెలివిజన్ మరియు సినిమా రంగాలలో ప్రవేశ స్థాయి ఉద్యోగాల కోసం వృత్తిపరమైన పరికరాలతో ఉద్యోగానికి సంబంధించిన శిక్షణ పొందడం. సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడం మరియు పరిశ్రమచే గుర్తింపు పొందిన ధృవీకరణలను సంపాదించడం. విద్యార్థులు క్యాంపస్ వీడియో ప్రకటనల కోసం అన్ని కాంపొనెంట్లను సృష్టించి, ఉత్పత్తి చేసి, అందజేస్తారు.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ల సూత్రాలు (1 క్రెడిట్)

ఈ కోర్సులో ఆడియో మరియు వీడియో ప్రొడక్షన్, గ్రాఫిక్ డిజైన్ మరియు ఇలస్ట్రేషన్, ఇంకా ఫోటోగ్రఫీ సూత్రాలకు సంబంధించిన పరిచయం కూడా ఉంటుంది. ఈ కోర్సులో అడోబ్ క్రియేటివ్ క్లౌడ్ అప్లికేషన్లు ఉపయోగించబడతాయి.

ధృవీకరణలు: అడోబ్ ఫోటోషాప్ మరియు ప్రీమియర్ ప్రో

ఆడియో/విజువల్ ప్రొడక్షన్స్ I (1 లేదా 2 క్రెడిట్లు)

ఈ కోర్సు ఆడియో మరియు వీడియో నిర్మాణ పరిశ్రమను, సెకెండరీ అనంతర విద్య మరియు కెరీర్ అవకాశాలతో సహా అన్వేషిస్తుంది. వీడియో ప్రకటనల కోసం BNTV (BNHS) లేదా EGLTV (EHS) తో పనిచేయడం ద్వారా విద్యార్థులు సంబంధిత అనుభవాన్ని సంపాదించుకుంటారు. విద్యార్థుల నిర్మాణాలను రూపొందించడానికి గాను వృత్తిపరమైన పరికర సామాగ్రి మరియు అడోబ్ క్రియేటివ్ క్లౌడ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించబడతాయి. అనేక క్లాస్ మరియు చిన్న గ్రూపు ఆడియో, వీడియో, మరియు సినిమా-శైలి నిర్మాణ ప్రాజెక్టులు ఉంటాయి.

ధృవీకరణలు: అడోబ్ ఫోటోషాప్, ఇలస్ట్రేటర్ మరియు ప్రీమియర్ ప్రో

ఆడియో/విజువల్ ప్రొడక్షన్స్ II (1 లేదా 2 క్రెడిట్లు)

ఈ కోర్సులోని విద్యార్థులు BNTV (BNHS) లేదా EGLTV (EHS)లో రెండవ సంవత్సరం పనిచేయడం ద్వారా అదనపు అనుభవాన్ని పొందుతారు. విద్యార్థులు టెలివిజన్ ప్రొడక్షన్ సదుపాయంలో ప్రతిరోజూ ఒక లైవ్ టీవీ షోను నిర్మిస్తూ క్యాంపస్ స్టేషన్ కోసం ఉద్యోగులుగా పనిచేస్తారు. విద్యార్థులు రిపోర్టర్లు, యాంకర్లు, ప్రొడ్యూసర్లు మరియు సిబ్బంది సభ్యులుగా పనిచేస్తారు. టెలివిజన్, విద్య, రేడియో, వినోదం, వ్యాపారం మరియు/లేదా పరిశ్రమల కోసం రూపొందించిన అనేక ఆడియో మరియు/లేదా వీడియో ప్రొడక్షన్లపై విద్యార్థులు పనిచేస్తారు.

ఆడియో/విజువల్ ప్రొడక్షన్స్ లో ప్రాక్టికమ్ (2 క్రెడిట్లు)


ఈ కోర్సు, తరగతి గది బోధనను వ్యాపార మరియు పారిశ్రామిక ఉద్యోగ అనుభవాలతో సమ్మిళితం చేసే పని-ఆధారిత అభ్యసన అనుభవంలో విద్యార్థులకు అవకాశాలను అందిస్తుంది. మారుతున్న పనిప్రదేశానికి అవసరమైన వివిధ నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడమే దీని లక్ష్యంగా ఉంటుంది.

లేదా

డిజిటల్ డిజైన్ మరియు మీడియా ప్రొడక్షన్స్ (1 క్రెడిట్)

ఈ కోర్సు, టెక్నాలజీ, కమ్యూనికేషన్ మరియు డిజైన్‌లో విద్యార్థులకు ఇప్పటికే ఉన్న నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తుంది. విద్యార్థులు తమ సృజనాత్మకత, సాంకేతిక సామర్థ్యాలు మరియు భవిష్యత్ విద్యా లేదా కెరీర్ అవకాశాలకు సంసిద్ధతను ప్రదర్శించే ఒక సమగ్ర ప్రాజెక్టును పూర్తి చేయడానికి అధునాతన డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తారు.

డిజిటల్ కమ్యూనికేషన్ల గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై మా కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్స్ పాత్‌వేస్ వీడియోను చూడండి!



Business, Marketing, and Finance

వ్యాపారం, మార్కెటింగ్ మరియు ఫైనాన్స్

- బిజినెస్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అకాడమీ
- బిజినెస్ మేనేజ్‌మెంట్

బిజినెస్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అకాడమీ

V.R. ఈటస్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

వ్యాపారం, మార్కెటింగ్, ఫైనాన్స్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సూత్రాలను అధ్యయనం చేసి, సమగ్రమైన వ్యాపార ప్రణాళికలను రూపొందించడం. ఒక వర్చువల్ స్టార్టప్ కంపెనీలో భాగంగా, విద్యార్థులు వినూత్న ఉత్పత్తులను సృష్టించి, వ్యాపార కార్యకలాపాల్ని నిర్వహిస్తూ ఉద్యోగ విధులు మరియు బాధ్యతలను స్వీకరిస్తారు. వ్యక్తిగతాంతర్గత మరియు సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకొని అన్వయించుకోవడం మరియు పరిశ్రమచే గుర్తింపు పొందిన ధృవీకరణలను సంపాదించడం.

అకాడమీ కోర్స్ క్రమం

BME ప్రాథమికాంశాలు: బిజినెస్ సూత్రాలు, మార్కెటింగ్, మరియు ఫైనాన్స్ (1 క్రెడిట్)

ఈ విశిష్టమైన ఆచరణాత్మక వ్యాపార అంకురపరిశ్రమ అనుభవంలో, విద్యార్థులు వ్యాపార ప్రణాళికలోని అంశాలను అర్థం చేసుకుంటారు, పరిశోధన ద్వారా ఒక ఆలోచన యొక్క అనుకూలతను నిర్ధారిస్తారు, మరియు ఒక వ్యాపార భావనను అభివృద్ధి చేసి ప్రదర్శిస్తారు. విద్యార్థులు ఒక వ్యాపారాన్ని ప్రారంభించడానికి మరియు నిర్వహించడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని పొందుతారు, నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు, మరియు కీలక భావనలను నేర్చుకుంటారు.

ధృవీకరణలు: వృత్తిపరమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు; మైక్రోసాఫ్ట్ ఆఫీస్ అసోసియేట్: పవర్ పాయింట్

BME ఆపరేషన్లు: ఎంట్రెప్రెన్యూర్‌షిప్ I (1 క్రెడిట్)

ఆవిష్కరణ మరియు ఎంట్రెప్రెన్యూర్‌షిప్ దృక్కోణం ద్వారా విద్యార్థులకు వ్యాపార ప్రపంచంపై ప్రాథమిక అవగాహనను కల్పించేందుకు ఈ కోర్సు రూపొందించబడింది. విద్యార్థులు వస్తువులు మరియు సేవల అమ్మకం, వ్యాపార ప్రకటనలు మరియు మార్కెటింగ్ వ్యూహాలు, ఇంకా ఒక వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక నిర్వహణ వంటి అంశాలను అన్వేషిస్తారు.

ధృవీకరణలు: ఎంట్రెప్రెన్యూర్‌షిప్ మరియు చిన్న వ్యాపారం; మైక్రోసాఫ్ట్ ఆఫీస్ అసోసియేట్: పదం

BME ఇన్నోవేషన్: ఎంట్రెప్రెన్యూర్‌షిప్ II (1 క్రెడిట్)

ఒక చిన్న వ్యాపారాన్ని ప్రారంభించి, నిర్వహించి మరియు అభివృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, విద్యార్థులు సమస్య పరిష్కారం మరియు ఆవిష్కరణల పట్ల తమ అభిరుచిని మరింత పదునుపెట్టుకుంటారు. ఇందులో ఆవశ్యకమైన యాజమాన్య నైపుణ్యాలు, వ్యాపార ప్రణాళికను ఎలా తయారు చేయాలి, అకౌంటింగ్, ఆర్థిక అవసరాలు, సిబ్బంది నియామకం, మార్కెటింగ్ వ్యూహాలు మరియు చట్టపరమైన సమస్యలు ఉంటాయి. వ్యాపార వ్యూహాలను నేర్చుకోవడానికై విద్యార్థులు ప్రపంచ వ్యాపారంలోని కేస్ స్టడీలను పరిశీలిస్తారు.

ధృవీకరణలు: అడోబ్ ఇలస్ట్రేటర్; మైక్రోసాఫ్ట్ ఆఫీస్ అసోసియేట్: ఎక్సెల్; CareerSafe ఇంటర్వ్యూ నైపుణ్యాలు

BME క్యాప్‌స్టోన్: ప్రాక్టికమ్ (2 క్రెడిట్లు) లేదా ప్రాజెక్ట్-ఆధారితం (1 క్రెడిట్)

ప్రాక్టికమ్ క్యాప్‌స్టోన్ విద్యార్థులు ఒక వర్చువల్ అంకుర కంపెనీ కోసం వ్యాపార ప్రణాళికను రూపొందిస్తారు, వర్చువల్ ఎంటర్‌ప్రైజెస్ ఇంటర్నేషనల్ (VEI) వర్చువల్ ఎకానమీలో తమ ఉత్పాదన యొక్క మార్కెటింగ్ మరియు అమ్మకాల్లో పాల్గొంటారు, మరియు తమ VEI సంస్థకు సంబంధించిన ఉద్యోగ విధులు మరియు బాధ్యతలను స్వీకరిస్తారు. ప్రాజెక్ట్-ఆధారిత క్యాప్‌స్టోన్‌లోని విద్యార్థులు వ్యాపార యాజమాన్య విధులకు సంబంధించిన ఒక స్వతంత్ర పరిశోధన ప్రాజెక్టును పూర్తి చేస్తారు.

ధృవీకరణలు: మైక్రోసాఫ్ట్ ఆఫీస్ ఎక్స్‌పర్ట్ ఎక్సెల్ మరియు వర్డ్; CareerSafe మైక్రో-క్రెడెన్షియల్స్

మరింత తెలుసుకోవడానికి YouTube పై బిజినెస్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అకాడమీ వీడియోను చూడండి!



బిజినెస్ మేనేజ్‌మెంట్

సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి అవసరమైన ప్రాథమిక వ్యాపార పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, విధానాలను రూపొందించడం, రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడం, మరియు వస్తువులు ఇంకా మానవ వనరుల వాడుకను కేటాయించడం వంటి నిర్వహణ విధులను కూడా అన్వేషిస్తారు. బిజినెస్ లో ఉపయోగించే వ్యక్తిగతాంతర్గత మరియు సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకొని అన్వయించుకోవడం మరియు పరిశ్రమచే గుర్తింపు పొందిన ధృవీకరణలను సంపాదించడం.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

బిజినెస్ సూత్రాలు, మార్కెటింగ్, మరియు ఫైనాన్స్ (1 క్రెడిట్)

వస్తువులు మరియు సేవల అమ్మకానికి సంబంధించిన ప్రాథమిక వ్యాపార వ్యవహారాలు, వ్యాపారాలు ఉపయోగించే వ్యాపారప్రకటనల వ్యూహాలు మరియు వ్యాపారం కోసం ఆర్థిక యాజమాన్యం వంటి అంశాలను ఈ కోర్సు విశ్లేషిస్తుంది.

సర్టిఫికేషన్ : వృత్తినైపుణ్యమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు

బిజినెస్ మేనేజ్‌మెంట్ (1 క్రెడిట్)

విద్యార్థులకు వ్యాపార నిర్వహణకు సంబంధించిన భావనలను మరియు ప్రణాళిక, సిబ్బంది నియామకం, నాయకత్వం, నియంత్రణ వంటి యాజమాన్య విధులను సుపరిచితం చేయడానికి ఈ కోర్సు రూపొందించబడింది. మేనేజ్‌మెంట్ ఉద్దేశ్యాలను సాధించడానికి గాను విద్యార్థులు సమాచార వినిమయం మరియు వ్యక్తిగతాంతర్గత నైపుణ్యాలను ప్రదర్శిస్తారు.

సర్టిఫికేషన్ : ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు చిన్న వ్యాపారం

బిజినెస్ కమ్యూనికేషన్లు మరియు సాంకేతికతలలో ఫౌండేషన్లు (1 క్రెడిట్)

నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడే సమాచార వ్యవస్థలు మరియు వ్యాపార యాజమాన్యం విద్యార్థులకు పరిచయం చేయబడుతుంది. వృత్తిపరమైన సమాచార వినిమయ ప్రమాణాలను పాటిస్తూనే, డాక్యుమెంట్లు, స్ప్రెడ్‌షీట్లు మరియు ప్రజెంటేషన్లను రూపొందించడంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు.

ధృవీకరణలు: మైక్రోసాఫ్ట్ ఆఫీస్: వర్డ్, ఎక్సెల్ మరియు పవర్ పాయింట్

బిజినెస్ కమ్యూనికేషన్లు మరియు సాంకేతికతలు (1 క్రెడిట్)

అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల వ్యాపార అనువర్తనాలను పరిష్కరించడానికి, పరిశ్రమ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి సంక్లిష్ట పత్రాలు, స్ప్రెడ్‌షీట్‌లు మరియు వ్యాపార ప్రెజెంటేషన్‌లను రూపొందించడానికి గాను విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అలవరచుకుంటారు.

ధృవీకరణలు: మైక్రోసాఫ్ట్ ఆఫీస్ ఎక్స్‌పర్ట్ ఎక్సెల్ మరియు వర్డ్

లేదా

బిజినెస్ లా (1 క్రెడిట్)

నీతి నియమాలు, న్యాయ వ్యవస్థ, ఒప్పందాలు, పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, వ్యక్తిగత ఆస్తి, అమ్మకాలు, ఏజెన్సీ మరియు ఉపాధి, వ్యాపార సంస్థ, స్థిరాస్తి మరియు వ్యాపార ముప్పు నిర్వహణ వంటి వ్యాపారానికి సంబంధించిన వివిధ చట్టపరమైన అంశాలను విద్యార్థులు విశ్లేషిస్తారు.

పని- ఆధారిత అభ్యసన అనుభవం

కెరీర్ తయారీ (2 లేదా 3 క్రెడిట్లు)

ఈ కోర్సు తరగతి గది బోధనను, వేతనంతో కూడిన పని అనుభవంతో సమ్మిళితం చేస్తుంది. స్కూల్ సంవత్సరంలో ఉద్యోగం చేస్తున్న జూనియర్లు మరియు సీనియర్ల కోసం రూపొందించబడిన ఈ కోర్సులో, విద్యార్థులు వారానికి కనీసం 10–15 గంటలు పనిచేస్తూ, 1–2 తరగతి పీరియడ్‌ల ముందస్తు విడుదలను ఆర్జిస్తారు. క్లాసులో, విద్యార్థులు రెజ్యూమెలను రూపొందించుకొని, వృత్తిపరమైన నైపుణ్యాలను పటిష్టం చేసుకుంటారు మరియు పరిశ్రమ ధృవీకరణ పత్రాలను పొందుతారు.

**NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్, 162-164 పేజీలలో సంపూర్ణ కోర్సు వివరణలను చూడండి.*

Education and Training

చదువు మరియు శిక్షణ

- తొలి అభ్యసనం
- బోధన మరియు శిక్షణ

తొలి అభ్యసనం

బాల్య విద్యపై దృష్టి సారించి, పిల్లల పెరుగుదల మరియు అభ్యసనానికి సంబంధించిన అభివృద్ధి దశలు మరియు నైపుణ్యాలను పరిశీలించడం. స్థానిక విద్యా కేంద్రాలలో క్షేత్రస్థాయి పరిశీలనలు మరియు ఇంటర్న్‌షిప్‌ల ద్వారా అనుభవాన్ని సాధించడం. విద్యార్థులు పరిశ్రమచే గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లను మరియు నార్త్‌వెస్ట్ ISD ప్రయారిటీ ఇంటర్వ్యూ సర్టిఫికెట్‌ను సంపాదించుకోవచ్చు.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం*

చదువు మరియు శిక్షణ యొక్క సూత్రాలు (1 క్రెడిట్)

అభ్యసన ప్రక్రియలు, విద్యా సిద్ధాంతం, తరగతి గది నిర్వహణ, బాలల అభివృద్ధి మరియు పాఠ్య ప్రణాళికతో సహా ఇటువంటి వివిధ రకాల అంశాలను ఈ కోర్సు కవర్ చేస్తుంది. ఉపాధ్యాయ శిక్షణ, ఇంటర్వ్యూ ప్రక్రియలు మరియు పనిప్రదేశంలో నైతిక విలువల వంటి విద్యా రంగంలోని కెరీర్లు మరియు అంశాలపై విద్యార్థులు పరిశోధన చేస్తారు. విద్యార్థులు క్షేత్రస్థాయి బోధనా పరిశీలన అవకాశాలను అనుభవించి, భవిష్యత్ విద్యా కోర్సులకు పునాదిగా పనిచేసే ఒక పోర్ట్‌ఫోలియోను రూపొందించుకుంటారు.

శిశు అభివృద్ధి (1 క్రెడిట్)

గర్భధారణ నుండి కిశోరీదశ వరకు పిల్లల సాధారణ శారీరక, జ్ఞానాత్మక, భావోద్వేగ మరియు సామాజిక అభివృద్ధి దశలపై దృష్టి సారిస్తూ వారి వికాసాన్ని ఈ కోర్సు పరిశీలిస్తుంది. విద్యార్థులు రియాలిటీ వర్క్స్ బేబీ సిమ్యులేటర్ ప్రాజెక్టులో పాల్గొంటారు, పిల్లలకు నచ్చే పోషకసహితమైన చిరుతిళ్లను తయారు చేస్తారు మరియు పిల్లలతో పనిచేసే కెరీర్ల గురించి పరిశోధిస్తారు.

ధృవీకరణలు: గుండెను కాపాడే CPR మరియు ప్రథమ చికిత్స

శిశు మార్గదర్శనం [ఇంటర్న్‌షిప్](2 క్రెడిట్లు)

ఈ కోర్సు పిల్లల పెరుగుదల మరియు మార్గదర్శకత్వానికి సంబంధించిన పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను ప్రస్తావించే ఒక ఇంటర్న్‌షిప్ కోర్సు. విద్యార్థులు ఈ నైపుణ్యాలను ఉపయోగించి పిల్లల శ్రేయస్సును మరియు ఆరోగ్యకరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తారు, సాంస్కృతికంగా వైవిధ్యమైన సమాజాన్ని బలోపేతం చేస్తారు, మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో సహా, పిల్లల సంరక్షణ, మార్గదర్శనం మరియు విద్యకు సంబంధించిన కెరీర్లను చేపడతారు.

సర్టిఫికేషన్స్ : తొలి బాల్యపు విద్య యందు AAFCS ప్రీ-PAC

తొలి అభ్యసనంలో ప్రాక్టికమ్ [ఇంటర్న్‌షిప్](2 క్రెడిట్లు)

ప్రాక్టికమ్ అనేది ఒక విశిష్టమైన అనుభవాన్ని అందిస్తుంది, దీని ద్వారా విద్యార్థులు తరగతి గది బోధనతో పాటు, ఇంటర్న్‌షిప్ ద్వారా నిజమైన వ్యాపార మరియు పారిశ్రామిక కెరీర్ అనుభవాలను పొందే అభ్యసన వాతావరణంలో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు. విద్యార్థులు అధిక డిమాండ్ మరియు అధిక నైపుణ్యం అవసరమయ్యే కెరీర్లను చేపట్టడానికి అవసరమైన విద్యా మరియు వృత్తిపరమైన సన్నద్ధతను పొందుతారు.

ధృవీకరణలు: చైల్డ్ డెవలప్‌మెంట్ అసోసియేట్ (CDA) మరియు విద్యా సహాయకుడు 1

**విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని మిడిల్ స్కూల్‌లో మొదలుపెట్టవచ్చు తద్వారా వారు అధునాతన మార్గంలో ఉంటారు. NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్‌లో 165-167 పేజీలలోని మానవ సేవల కోర్సు సమాచారం యొక్క సూత్రాలను చూడండి.*

బోధన మరియు శిక్షణ

విద్యా వాతావరణాలలో బోధనను ప్రణాళిక చేసి, నిర్దేశించడం, మరియు పిల్లల పెరుగుదల మరియు అభ్యసనానికి సంబంధించిన అభివృద్ధి మైలురాళ్లను అధ్యయనం చేయడం. క్షేత్ర-ఆధారిత పరిశీలనలు మరియు ఇంటర్న్‌షిప్‌లలో భాగంగా వృత్తిపరమైన విద్యావేత్తలతో కలిసి ఒకేసారి బోధించడం మరియు శిక్షణ ఇవ్వడం. విద్యార్థులు పరిశ్రమచే గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు, కాలేజీ క్రెడిట్ మరియు నార్త్‌వెస్ట్ ISD ప్రయారిటీ ఇం**టర్వ్యూ సర్టిఫికెట్‌ను సంపాదించుకోవచ్చు.**

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం*

చదువు మరియు శిక్షణ యొక్క సూత్రాలు (1 క్రెడిట్)

అభ్యసన ప్రక్రియలు, విద్యా సిద్ధాంతం, తరగతి గది నిర్వహణ, బాలల అభివృద్ధి మరియు పాఠ్య ప్రణాళికతో సహా ఇటువంటి వివిధ రకాల అంశాలను ఈ కోర్సు కవర్ చేస్తుంది. విద్యార్థులు
ఉపాధ్యాయ శిక్షణ, ఇంటర్వ్యూ ప్రక్రియలు మరియు పనిప్రదేశంలో నైతిక విలువల వంటి విద్యా రంగంలోని కెరీర్లు మరియు అంశాలపై పరిశోధన చేస్తారు. విద్యార్థులు క్షేత్రస్థాయి బోధనా పరిశీలన అవకాశాలను పొందుతారు, భవిష్యత్ విద్యా కోర్సులకు పునాదిగా పనిచేసే ఒక పోర్ట్‌ఫోలియోను రూపొందించుకుంటారు.

శిశు అభివృద్ధి (1 క్రెడిట్)

గర్భధారణ నుండి కిశోరీదశ వరకు పిల్లల సాధారణ శారీరక, జ్ఞానాత్మక, భావోద్వేగ మరియు సామాజిక అభివృద్ధి దశలపై దృష్టి సారిస్తూ వారి వికాసాన్ని ఈ కోర్సు పరిశీలిస్తుంది. విద్యార్థులు రియాలిటీ వర్క్ బేబీ సిమ్యులేటర్ ప్రాజెక్టులో పాల్గొంటారు, పిల్లలకు నచ్చే పోషకసహితమైన చిరుతిళ్లను తయారు చేస్తారు మరియు పిల్లలతో పనిచేసే కెరీర్ల గురించి పరిశోధిస్తారు.

ధృవీకరణలు: గుండెను కాపాడే CPR మరియు ప్రథమ చికిత్స

డ్యుయల్ క్రెడిట్ తో సూచనాత్మక ఆచరణలు [ఇంటర్న్‌షిప్]with Dual Credit (2 HS క్రెడిట్లు/3 కాలేజీ గంటలు)

ఈ కోర్సు టార్లెటన్ స్టేట్ యూనివర్సిటీతో పాటు ఏకకాలంలో బోధించబడుతుంది. విద్యార్థులు NISD క్యాంపస్‌లో తమ కోర్సు బోధకుడు మరియు ఒక మార్గదర్శక టీచర్ సంయుక్త పర్యవేక్షణలో పనిచేస్తూ, క్షేత్ర-ఆధారిత ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేస్తారు. విద్యార్థులు బోధనను ప్రణాళిక చేసి మరియు నిర్దేశించడం, విద్యా వాతావరణాల కోసం సామగ్రిని అభివృద్ధి చేయడం, రికార్డుల నిర్వహణలో సహాయపడటం, మరియు టీచర్లు, శిక్షకులు, సహాయక సిబ్బంది, మరియు విద్యా సిబ్బంది యొక్క ఇతర బాధ్యతలను పూర్తి చేయడం గురించి నేర్చుకుంటారు.

చదువు మరియు శిక్షణలో ప్రాక్టికమ్ [ఇంటర్న్‌షిప్] డ్యుయల్ క్రెడిట్ తో (2 HS క్రెడిట్లు/3 కాలేజీ గంటలు)


ఈ కోర్సు టార్లెటన్ స్టేట్ యూనివర్సిటీతో పాటు ఏకకాలంలో బోధించబడుతుంది. విద్యార్థులు NISD క్యాంపస్‌లో తమ కోర్సు బోధకుడు మరియు ఒక మార్గదర్శక టీచర్ సంయుక్త పర్యవేక్షణలో పనిచేస్తూ, ఒక ఉన్నత స్థాయి క్షేత్ర-ఆధారిత ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేస్తారు. విద్యార్థులు వ్యక్తిగత బోధన మరియు సమూహ కార్యకలాపాలు, బోధనా సామగ్రిని తయారు చేయడం మరియు అమలు చేయడం, ఇంకా తరగతి గది టీచర్లు ఇంకా విద్యా సిబ్బంది యొక్క ఇతర బాధ్యతలను తెలుసుకుంటారు.

సర్టిఫికేషన్ : విద్యా సహాయకుడు 1

**విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని మిడిల్ స్కూల్‌లో మొదలుపెట్టవచ్చు తద్వారా వారు అధునాతన మార్గంలో ఉంటారు. NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్‌లో 168-171 పేజీలలోని మానవ సేవల కోర్సు సమాచారం యొక్క సూత్రాలను చూడండి.*

మరింత తెలుసుకోవడానికి YouTube పై బోధన మరియు శిక్షణా కార్యక్రమం వీడియోను చూడండి!





Engineering

ఇంజనీరింగ్

- STEM అకాడమీ

STEM అకాడమీ

నార్త్‌వెస్ట్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

నిజమైన ఇంజనీరింగ్ సవాళ్లను ఎదుర్కొనే ప్రాజెక్టులను రూపకల్పన చేయడం, నిర్మించడం మరియు పరీక్షించడం ద్వారా ఆలోచనలకు జీవం పోయడం. ప్రాజెక్ట్ లీడ్ ది వే పాఠ్యప్రణాళికను ఉపయోగించి, విద్యార్థులు వృత్తిపరమైన నైపుణ్యాలను పొందుతారు, పరిశ్రమ ధృవీకరణ పత్రాలను సంపాదిస్తారు మరియు తమ లోతైన పరిజ్ఞానాన్ని ప్రదర్శించే పోర్ట్‌ఫోలియోను రూపొందించుకుంటారు. సీనియర్ విద్యార్థులు పరిశ్రమ నిపుణులతో సమన్వయం చేసుకొని ఒక అసలైన పరిష్కారాన్ని పరిశోధించి, అభివృద్ధి చేసి, సమర్పిస్తారు.

ప్రాజెక్ట్ లీడ్ ది వే (PLTW) అకాడమీ కోర్సులు

CAREER AWARENESS LEARNING ABOUT WORK	CAREER PREPARATION LEARNING THROUGH WORK	CAREER PREPARATION LEARNING THROUGH WORK	CAREER PREPARATION LEARNING THROUGH WORK
ఇంజనీరింగ్ డిజైన్ ప్రక్రియ ***(మునుపటి PLTW ఇంజనీరింగ్ డిజైన్ కు పరిచయం)***	**ఇంజనీరింగ్ డిజైన్ మరియు ప్రదర్శన** ***(మునుపటి PLTW ఇంజనీరింగ్ సూత్రాలు)***	**ఏరోస్పేస్ డిజైన్ I** **(మునుపటి PLTW ఏరోస్పేస్ ఇంజనీరింగ్)** **లేదా** **సివిల్ ఇంజనీరింగ్ I** **(మునుపటి PLTW సివిల్ ఇంజనీరింగ్ అండ్ ఆర్కిటెక్చర్)** **లేదా** **డిజిటల్ ఎలక్ట్రానిక్స్** **లేదా** **అడ్వాన్స్ ఇంజనీరింగ్ డిజైన్ ప్రెజెంటేషన్ (రోబోటిక్స్)**	**ఇంజనీరింగ్ డిజైన్ మరియు సమస్య పరిష్కారం** ***(మునుపటి PLTW ఇంజనీరింగ్ డిజైన్ మరియు అభివృద్ధి)***

ధృవీకరణలు: ఆటోడెస్క్ ఫ్యూజన్ 360, ఇన్వెంటర్, రెవిట్, ఆటోక్యాడ్ మరియు సోషల్ వర్క్స్ అసోసియేట్

ఇతర అకాడమీ కోర్సులు: *NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్‌లో 172-177 పేజీలలో కోర్సు వివరణలు మరియు అదనపు కోర్సులను చూడండి.*

STEM సైన్స్

9 STEM ఆనర్స్ బయాలజీ
10 STEM ఆనర్స్ కెమిస్ట్రీ
11 STEM ఆన్-ర్యాంప్స్ ఫిజిక్స్
12 అడ్వాన్స్డ్ సైన్స్

STEM మ్యాథ్

9 STEM ఆనర్స్ జ్యామెట్రీ
10 STEM ఆన్-ర్యాంప్స్ ఆల్జీబ్రా II
11 ఆనర్స్ ప్రీక్యాల్కులస్ లేదా ఆన్-ర్యాంప్స్ ప్రీక్యాల్కులస్
12 AP క్యాల్కులస్ **AB** లేదా BC

STEM English

9 STEM ఆనర్స్ English I
10 STEM ఆనర్స్ English II
11 STEM ఆన్-ర్యాంప్స్ English III
12 STEM English IV AP

ఐచ్ఛికమైన STEM కోర్సులు

9 ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ I
10 ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ II **లేదా** సైబర్ సెక్యూరిటీ యొక్క PLTW ఫౌండేషన్లు
11 ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ II **లేదా** సైబర్ సెక్యూరిటీ యొక్క PLTW ఫౌండేషన్లు లేదా నిర్దిష్ట పరిశోధన మరియు డిజైన్ STEM
12 STEM లేదా ఇంజినీరింగ్ డిజైన్ లో ప్రాక్టికమ్ మరియు సమస్య పరిష్కారం

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా STEM అకాడమీ వీడియోను చూడండి!





Health Science

హెల్త్ సైన్స్

- బయోమెడికల్ సైన్సెస్ అకాడమీ
- ఆరోగ్య శాస్త్రాలు

బయోమెడికల్ సైన్సెస్ అకాడమీ

బైరాస్ నెల్సన్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

ఆధునిక వైద్య పద్ధతుల్ని ముందుకు నడిపే శాస్త్రీయ సూత్రాలలో బలమైన పునాదిని వృద్ధి చేసుకోవడానికై, విద్యార్థులు వాస్తవ ప్రపంచ సమస్యల పరిష్కారంలో నిమగ్నమవుతారు. మానవ జీవశాస్త్రం మరియు వైద్యంపై దృష్టి సారిస్తూ, ప్రస్తుత ఆరోగ్య లేదా వైద్య సవాళ్లను పరిష్కరించడానికై విద్యార్థులు విస్తృత శ్రేణి శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహించి, విశ్లేషిస్తారు.

ప్రాజెక్ట్ లీడ్ ది వే (PLTW) అకాడమీ కోర్సు వరుసక్రమం

PLTW బయోమెడికల్ శాస్త్రాల సూత్రాలు (1 క్రెడిట్)

ఇది ఒక ఉత్తేజకరమైన మరియు కఠినమైన కోర్సు, ఇందులో విద్యార్థులు నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి గాను వివిధ వైద్య నిపుణుల పాత్రలను పోషిస్తూ జీవశాస్త్రం మరియు వైద్యశాస్త్ర భావనలను అన్వేషిస్తారు. ఒక రహస్యాన్ని ఛేదించడానికై నేరస్థలాన్ని పరిశోధించడం, కుటుంబ వైద్యశాలలో రోగులకు వ్యాధి నిర్ధారణ చేసి చికిత్సను సూచించడం, స్థానిక ఆసుపత్రిలో వైద్యపరమైన వ్యాప్తిని గుర్తించి నియంత్రించడం, అత్యవసర పరిస్థితిలో రోగి స్థితిని నిలకడగా ఉంచడం, మరియు స్థానిక, ప్రపంచ వైద్య సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికై ఇతరులతో కలిసి పనిచేయడం వంటి వివిధ సందర్భాలలో విద్యార్థులకు సవాళ్లు ఎదురవుతాయి.

PLTW మానవ శరీర వ్యవస్థలు (1 క్రెడిట్)

గుర్తింపు, శక్తి, చలనం, రక్షణ మరియు సమస్థితిని అన్వేషిస్తూ మానవ శరీర వ్యవస్థల పరస్పర చర్యలను విద్యార్థులు పరిశీలిస్తారు. ఆచరణలో విజ్ఞాన శాస్త్రాన్ని అన్వేషిస్తూ, విద్యార్థులు అస్థిపంజర Maniken® పై అవయవాలు మరియు కణజాలాలను నిర్మిస్తారు; కండరాల కదలిక, ప్రతిచర్య మరియు స్వచ్ఛంద చర్య, మరియు శ్వాసక్రియ వంటి శరీర విధులను పర్యవేక్షించడానికి డేటా సేకరణ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు; మరియు నిజ జీవిత వైద్య కేసులను పరిష్కరించడానికి బయోమెడికల్ నిపుణుల పాత్రలను పోషిస్తారు.

PLTW మెడికల్ ఇంటర్వెన్షన్లు (1 క్రెడిట్)

వ్యాధులను ఎలా నివారించాలి, ఎలా నిర్ధారణ చేయాలి మరియు ఎలా చికిత్స చేయాలో పరిశోధిస్తూ, విద్యార్థులు ఒక కల్పిత కుటుంబం యొక్క జీవన విధానాన్ని అనుసరిస్తారు. సంక్రమణను గుర్తించి, దానితో పోరాడటం; మానవ DNA లోని కోడ్‌ను పరీక్షించి, మదింపు చేయడం; క్యాన్సర్ చికిత్సా విధానాలను మదింపు చేయడం; మరియు అవయవాలు పనిచేయడం ఆగిపోయినప్పుడు ఎలా నెగ్గుకురావాలో విద్యార్థులు అన్వేషిస్తారు. నిజ జీవిత ఉదంతాల ద్వారా, విద్యార్థులు ఇమ్యునాలజీ, శస్త్రచికిత్స, జన్యుశాస్త్రం, ఫార్మకాలజీ, వైద్య పరికరాలు మరియు రోగ నిర్ధారణకు సంబంధించిన అనేక రకాల చికిత్సా విధానాలను తెలుసుకుంటారు.

PLTW బయోమెడికల్ ఇన్నోవేషన్ (1 క్రెడిట్)

21వ శతాబ్దపు అత్యంత తీవ్రమైన ఆరోగ్య సవాళ్లకు వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి గాను, మునుపటి కోర్సుల నుండి పొందిన పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను ఈ కోర్సు మరింతగా అభివృద్ధి చేస్తుంది. ప్రజారోగ్యం మరియు బయోమెడికల్ ఇంజనీరింగ్ నుండి క్లినికల్ మెడిసిన్ మరియు ఫిజియాలజీ వరకు వివిధ అంశాలను విద్యార్థులు ప్రస్తావిస్తారు. విశ్వవిద్యాలయం, వైద్య సదుపాయం లేదా పరిశోధనా సంస్థకు చెందిన ఒక మార్గదర్శి లేదా సలహాదారుతో కలిసి స్వతంత్ర డిజైన్ ప్రాజెక్ట్‌పై పనిచేసే అవకాశం.

ధృవీకరణలు: BACE (బయోటెక్నాలజీ ఆప్టిట్యూడ్ మరియు కాంపిటెన్సీ పరీక్ష), మరియు బేసిక్ లైఫ్ సపోర్ట్ CPR.

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా బయోమెడికల్ సైన్సెస్ అకాడమీ వీడియోను చూడండి!



ఆరోగ్య శాస్త్రాలు

స్వతంత్రంగా లేదా ఆరోగ్య సంరక్షణ బృందంలో భాగంగా, తీవ్రమైన, అడపాదడపా వచ్చే, లేదా దీర్ఘకాలికంగా వచ్చే అనారోగ్యాలను నిర్ధారించడం మరియు చికిత్స చేయడానికి సంబంధించిన వృత్తులు మరియు విద్యా అవకాశాలను అన్వేషించడం. క్షేత్రస్థాయి పరిశీలనలు మరియు ఇంటర్న్‌షిప్‌ల ద్వారా అనుభవాన్ని పొందడం, మరియు **EKG టెక్నీషియన్ మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (EMT) లేదా సర్టిఫైడ్ క్లినికల్ మెడికల్ అసిస్టెంట్ (CCMA) ధృవీకరణలను పొందడం.**

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

ఆరోగ్య శాస్త్రాల సూత్రాలు (1 క్రెడిట్)

ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలోని చికిత్సా, రోగ నిర్ధారణ, ఆరోగ్య సమాచార శాస్త్రం, సహాయక సేవలు, మరియు జీవ సాంకేతిక పరిశోధన మరియు అభివృద్ధి వ్యవస్థల గురించి ఒక స్థూల పరిచయాన్ని ఈ కోర్సు అందిస్తుంది. ఇందులో ఈ అంశాలు ఇమిడి ఉంటాయి: వ్యక్తుల మధ్య వ్యక్తిగతాంతర్గత సంబంధాలు, శరీర నిర్మాణం మరియు శరీర ధర్మశాస్త్రం, నైతిక/చట్టపరమైన బాధ్యతలు, ఆరోగ్య సంరక్షణ బృంద భావజాలం, వైద్య పరిభాష, ప్రాథమిక వైద్య అత్యవసర చికిత్సా పద్ధతులు, మరియు ఆరోగ్య సేవారంగ వృత్తులు. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

ధృవీకరణలు: గుండెను కాపాడే CPR మరియు ప్రథమ చికిత్స

ఆరోగ్య శాస్త్ర సిద్ధాంతము (1 క్రెడిట్)

Paxton Patterson పాఠ్యప్రణాళికను ఉపయోగించి 15 రెండు వారాల మాడ్యూళ్ల ద్వారా ఆచరణాత్మక అన్వేషణను ఈ కోర్సు ప్రోత్సహిస్తుంది, విద్యార్థులకు వివిధ ఆరోగ్య సంరక్షణ వృత్తులు మరియు ఆరోగ్య సంరక్షణ పరిశ్రమకు విజయవంతంగా సిద్ధం కావడానికి అవసరమైన నైపుణ్యాల గురించి అవగాహన పెంచుకోవడానికి, అలాగే భవిష్యత్తు ప్రాక్టికమ్ కోర్సులలో పరిశ్రమ ధృవీకరణ పత్రాల దిశగా కృషి చేయడానికి ఈ కోర్సు అవకాశాన్ని అందిస్తుంది.

శరీరనిర్మాణ శాస్త్రము మరియు దేహశాస్త్రము (1 క్రెడిట్)

విద్యార్థులు మానవ శరీర నిర్మాణం మరియు పనితీరును అధ్యయనం చేస్తారు. బలాలకు శరీరం యొక్క ప్రతిస్పందనలు, సమస్థితి నిర్వహణ, విద్యుత్ పరస్పర చర్యలు, రవాణా వ్యవస్థలు మరియు శక్తి వ్యవస్థలు వంటి శరీర వ్యవస్థలు పరిశోధించబడతాయి. జీవశాస్త్రం, రసాయనశాస్త్రం మరియు భౌతికశాస్త్రాల సమన్వయం ద్వారా ఆయా పాఠ్యాంశాలు సమర్పించబడతాయి. ఈ ప్రయోగశాల కోర్సులో, విద్యార్థులు ప్రయోగశాల పరిశోధనలు నిర్వహించడం, విచ్ఛేదనాలు చేయడం, పరిశోధనల సమయంలో శాస్త్రీయ పద్ధతుల వాడకం మరియు విమర్శనాత్మక ఆలోచన మరియు సమస్య పరిష్కారాన్ని ఉపయోగించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం ఉంటాయి.

ఆరోగ్య శాస్త్రంలో ప్రాక్టికమ్ (EMT/CCMA) [ఇంటర్న్‌షిప్](2 క్రెడిట్లు)

పరిశ్రమచే ధృవీకరించబడిన EKG టెక్నీషియన్ మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లేదా సర్టిఫైడ్ క్లినికల్ మెడికల్ అసిస్టెంట్ (CCMA)గా మారడానికి, విద్యార్థులు ఇంతకు ముందు అభ్యసించిన జ్ఞానం మరియు నైపుణ్యాలను ఆచరణాత్మకంగా అన్వయించుకునేలా ఈ కోర్సు రూపొందించబడింది. క్యాంపస్ క్లినిక్‌లు మరియు ప్రథమ స్పందనదారులతో కలిసి చేసే ప్రయాణాలతో సహా, ఒక వృత్తిపరమైన వైద్య వాతావరణంలో తరగతి గది బోధనను, నిజమైన పరిశ్రమ వృత్తి అనుభవాలతో మిళితం చేసే అభ్యసన వాతావరణాన్ని విద్యార్థులకు ప్రాక్టికమ్ అందిస్తుంది.

ధృవీకరణలు: ధృవీకృత EKG టెక్నీషియన్, బేసిక్ లైఫ్ సపోర్ట్ CPR, మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (EMT) లేదా ధృవీకృత క్లినికల్ మెడికల్ అసిస్టెంట్ (CCMA)

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా హెల్త్ సైన్సెస్ పాత్‌వేస్ వీడియోను చూడండి!



Hospitality and Tourism

ఆతిథ్యం మరియు పర్యాటకం

- పాకశాస్త్ర కళలు మరియు ఆతిథ్య అకాడమీ

పాకశాస్త్ర కళలు మరియు ఆతిథ్య అకాడమీ

బైరాస్ నెల్సన్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

అధునాతన పరిశ్రమ పరికరాలను ఉపయోగించి, నిపుణులైన వంటవారితో కలిసి వినూత్న వంటకాలను రూపొందించడం. విద్యార్థులచే నిర్వహించబడే Byron Bistro లో పూర్తి-సర్వీస్ రెస్టారెంటును నడపడంలో అనుభవాన్ని పొందండి, మరియు పరిశ్రమ ధృవీకరణలు మరియు కళాశాల క్రెడిట్‌ను సంపాదించండి.

అకాడమీ కోర్స్ క్రమం

CAREER AWARENESS LEARNING ABOUT WORK

డ్యుయల్ క్రెడిట్ తో ఆతిథ్యం మరియు పర్యాటకం సూత్రాలు (1 HS క్రెడిట్/3 కాలేజీ గంటలు)

విద్యార్థులు ఆహార మరియు పానీయాల నిర్వహణ, ఆహార వ్యయ నియంత్రణ మరియు పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే కస్టమర్ సేవపై దృష్టి సారించి పరిజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను నేర్చుకుంటారు. విద్యార్థులు ఆతిథ్య మరియు పర్యాటక పరిశ్రమ చరిత్రను అన్వేషిస్తారు మరియు విజయానికి అవసరమైన లక్షణాంశాలను పరిశీలిస్తారు.

సర్టిఫికేషన్ : ServSafe ఫుడ్ హ్యాండ్లర్

CAREER AWARENESS LEARNING ABOUT WORK

డ్యుయల్ క్రెడిట్ తో పాకశాస్త్ర కళలకు పరిచయం, డ్యుయల్ క్రెడిట్ తో [ఇంటర్న్‌షిప్] (1 HS క్రెడిట్లు/6 కాలేజీ గంటలు)

తరగతి గది మరియు ప్రయోగశాల-ఆధారితమైన ఈ కోర్సులో, విద్యార్థులు చక్కగా నడిచే ఒక రెస్టారెంట్ యొక్క నిర్వహణపై అవగాహన పెంచుకుంటారు. పరిశుభ్రత మరియు భద్రత, ఆహార ఉత్పత్తి మరియు ఆతిథ్య నైపుణ్యాలతో పాటు, పరిశ్రమ నిర్వహణలోని వివిధ స్థాయిల గురించి కూడా ఈ కోర్సు అవగాహన కల్పిస్తుంది. NISD సిబ్బందికి మరియు ప్రజలకు అందుబాటులో ఉండే, విద్యార్థులే నడిపే రెస్టారెంట్ అయిన Byron Bistro లో ఫ్రంట్ ఆఫ్ హౌస్ కార్యకలాపాలను నిర్వహించడంలో విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు.

సర్టిఫికేషన్ : ServSafe మేనేజర్

CAREER EXPLORATION LEARNING ABOUT WORK

డ్యుయల్ క్రెడిట్ తో పాకశాస్త్ర కళలు (2 HS క్రెడిట్లు/9 కాలేజీ గంటలు)

విద్యార్థులు యాజమాన్యం మరియు ఉత్పత్తి నైపుణ్యాలతో సహా, పాకశాస్త్ర కళ మరియు బేకింగ్ శాస్త్రం యొక్క సూత్రాలను నేర్చుకుంటారు. ప్రయోగశాల-ఆధారితమైన ఈ కోర్సులో ప్రాథమికంగా వంటచేసే పద్ధతులు, బేకింగ్ మరియు పేస్ట్రీ, కొనుగోలు చేయడం, ఆహార పదార్థాల గుర్తింపు మరియు తయారీ వంటి ప్రాథమిక అంశాలు ఉంటాయి.

CAREER TRAINING LEARNING FOR WORK

డ్యూయల్ క్రెడిట్‌తో పాకశాస్త్ర కళలలో ప్రాక్టికమ్ (ఇంటర్న్‌షిప్) (3 HS క్రెడిట్లు/6 కాలేజీ గంటలు)

ఈ ప్రాక్టికమ్ కోర్సు విద్యాపరమైన మరియు సాంకేతిక నైపుణ్యాలను సమన్వయం చేస్తుంది; మరింతగా అంతర-క్రమశిక్షణా బోధనను అందిస్తుంది; మరియు వేగంగా మారుతున్న పనిప్రదేశంలో విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్యాలను అందించడానికై స్కూళ్ళు మరియు వ్యాపార సంస్థల మధ్య భాగస్వామ్యాలకు తోడ్పడుతుంది. Byron Bistro లో పనిచేయడం ద్వారా విద్యార్థులు కార్యాచరణ అనుభవాన్ని పొందుతారు.

ధృవీకరణలు: కలినరీ ఆర్ట్స్ లెవల్ 1 సర్టిఫికెట్ (TCC) మరియు సర్టిఫైడ్ ఫండమెంటల్స్ కుక్ - అమెరికన్ కలినరీ ఫెడరేషన్

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా పాకశాస్త్ర కళలు మరియు ఆతిథ్య అకాడమీ వీడియోను చూడండి!





Human Services
మానవ సేవలు

- కాస్మెటాలజీ అకాడమీ
- కుటుంబం మరియు కమ్యూనిటీ సేవలు

కాస్మెటాలజీ అకాడమీ

నార్త్‌వెస్ట్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

బ్రయాన్ నెల్సన్, నార్త్‌వెస్ట్ మరియు V.R. ఈటన్ హై స్కూల్ విద్యార్థులు తమ జూనియర్ మరియు సీనియర్ సంవత్సరాలలో కాస్మోటాలజీ/ **బార్బరింగ్ శిక్షణను పూర్తి చేసుకోవచ్చు.** పూర్తి స్థాయి సెలూన్ మరియు స్పా వాతావరణాన్ని నిర్వహించుకోవడం ద్వారా అనుభవాన్ని పొందడం, మరియు కాస్మెటాలజీ II ను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ద్వంద్వ- లైసెన్స్ పొందిన కాస్మెటాలజిస్ట్ మరియు క్లాస్ A క్షురకుడుగా మారడానికి రాష్ట్ర పరీక్షలు వ్రాసే అవకాశాన్ని పొందడం.

ఎన్‌రోల్‌మెంట్ అభ్యర్థనలు (ENROLLMENT REQUESTS)

జూనియర్లు మరియు సీనియర్లుగా ఉన్నప్పుడు, రోజులో కొంత సమయం కాస్మెటాలజీ అకాడమీకి హాజరు కావడానికి విద్యార్థులు తమ సోఫోమోర్ సంవత్సరంలో నమోదు కోసం అభ్యర్థించాలి. ప్రధాన తరగతులు తీసుకోవడానికి విద్యార్థులు తమ స్వంత క్యాంపస్ యందే నమోదు చేసుకుని ఉంటారు. స్వంత క్యాంపస్ నుండి కాస్మెటాలజీ అకాడమీకి వెళ్ళి మరియు తిరిగి రావడానికి రవాణా సౌకర్యం అందుబాటులో ఉంది.

అకాడమీ కోర్స్ క్రమం

11 వ గ్రేడ్: కాస్మెటాలజీ/ల్యాబ్ తో కాస్మెటాలజీ I కి పరిచయం (3 క్రెడిట్లు)

కాస్మెటాలజీ వృత్తులలో ఉపాధి కోసం ఉద్యోగ-నిర్దిష్ట శిక్షణను అందించడానికి రూపొందించబడిన ఈ ప్రయోగశాల బోధనా వరుసక్రమ కోర్సులో, విద్యార్థులు విద్యావిషయక, కెరీర్ మరియు సాంకేతిక పరిజ్ఞానం మరియు నైపుణ్యాల ఏకీకరణను సమన్వయం చేసుకుంటారు. ఈ బోధనలో స్టెరిలైజేషన్ మరియు పరిశుభ్రత విధానాలు, కేశ సంరక్షణ, గోళ్ళ సంరక్షణ మరియు చర్మ సంరక్షణ ఇమిడి ఉంటాయి, ఇది రాష్ట్ర పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత లైసెన్సు పొందడానికి అవసరమైన టెక్సాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైసెన్సింగ్ అండ్ రెగ్యులేషన్ (TDLR) అవసరాలను కూడా నెరవేరుస్తుంది. వృత్తి అవకాశాల విశ్లేషణ, లైసెన్సు అవసరాలు, ఆశించబడే పరిజ్ఞానం మరియు నైపుణ్యాలు, మరియు పనిప్రదేశపు నైపుణ్యాల అభివృద్ధి వంటివి ఇందులో చేర్చబడ్డాయి. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

సర్టిఫికేషన్ : BARBICIDE®

12 వ గ్రేడ్: ల్యాబ్ తో కాస్మెటాలజీ II (3 క్రెడిట్లు)

విద్యార్థులు విద్యాపరమైన, సాంకేతిక మరియు ఆచరణాత్మక పరిజ్ఞానం మరియు నైపుణ్యాలలో ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తారు. లైసెన్సు పొందడానికి అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలను అందించడానికై ఈ బోధనాంశం రూపొందించబడింది. బోధనలో వృత్తిపరమైన ప్రమాణాలు/ఉద్యోగ నైపుణ్యాలలో ఉన్నత స్థాయి శిక్షణ; టెక్సాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైసెన్సింగ్ అండ్ రెగ్యులేషన్ (TDLR) నియమ నిబంధనలు; పనిముట్లు, పరికరాలు, సాంకేతికతలు మరియు సామగ్రి వినియోగం; మరియు ఆచరణాత్మక నైపుణ్యాలు ఇమిడి ఉంటాయి.

ధృవీకరణలు: టెక్సాస్ కాస్మెటాలజీ లైసెన్స్, టెక్సాస్ క్లాస్ A బార్బర్ లైసెన్స్, మరియు మిలాడీ అడ్వాన్స్‌డ్ సర్వీసెస్: కనుబొమలు

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా కాస్మెటాలజీ అకాడమీ వీడియోను చూడండి!



కుటుంబం మరియు కమ్యూనిటీ సేవలు

వ్యక్తులు, సంఘాలు మరియు సమాజంపై వాటి ప్రభావాలను అర్థం చేసుకోవడానికి గాను సంక్లిష్టమైన సామాజిక మరియు భావోద్వేగ సవాళ్లను పరిశోధించడం. సామాజిక మరియు సంఘ సేవ విధులలో కౌన్సెలింగ్ వ్యూహాలపై అవగాహన పెంచుకోవడం. కౌన్సెలింగ్ మరియు మానసిక ఆరోగ్య నిపుణులతో క్షేత్రస్థాయి పరిశీలనలు మరియు ఇంటర్న్‌షిప్‌లలో భాగంగా అనుభవాన్ని పొందడం, మరియు పరిశ్రమ ధృవీకరణలను సంపాదించుకోవడం.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం*

మానవ శాస్త్రాల సూత్రాలు (1 క్రెడిట్)

CAREER AWARENESS – LEARNING ABOUT WORK

ఈ కోర్సు వ్యక్తిగత అభివృద్ధిని మెరుగుపరచడానికి, నాణ్యమైన సంబంధాలను పెంపొందించడానికి, కుటుంబ సభ్యుల శ్రేయస్సును ప్రోత్సహించడానికి మరియు బహుళ వయోజన పాత్రలను నిర్వహించడానికి గాను కుటుంబ అధ్యయనాలు మరియు మానవ అభివృద్ధి పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను ఉపయోగిస్తుంది. విద్యార్థులకు కౌన్సెలింగ్ మరియు మానసిక ఆరోగ్యం, బాలల అభివృద్ధి, కుటుంబం మరియు సమాజం, వ్యక్తిగత సంరక్షణ సేవలు మరియు వినియోగదారుల సేవల రంగాలలోని వృత్తులు పరిచయం చేయబడతాయి.

కుటుంబం మరియు కమ్యూనిటీ సేవలు (1 క్రెడిట్)

CAREER PREPARATION – LEARNING THROUGH WORK

ఇది కౌన్సెలింగ్ మరియు మానసిక ఆరోగ్యం, కుటుంబ మరియు సామాజిక సేవలు, వ్యక్తిగత సంరక్షణ, మరియు వినియోగదారు సేవల రంగాలలో ఉద్యోగాల కోసం విద్యార్థులను సిద్ధం చేసే ఒక ప్రయోగశాల కోర్సు. విద్యార్థులు వ్యక్తులకు, కుటుంబాలకు, లేదా సమాజానికి ప్రయోజనం చేకూర్చే సామాజిక మరియు సేవా-అభ్యసన కార్యకలాపాలను ప్రణాళిక చేసుకుంటారు, అభివృద్ధి చేసి అమలు చేస్తారు మరియు మదింపు చేస్తారు. సంస్థాగత మరియు నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

కౌన్సెలింగ్ మరియు మానసిక ఆరోగ్యం (1 క్రెడిట్)

CAREER PREPARATION – LEARNING THROUGH WORK

విద్యార్థులు కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్యం మరియు సామాజిక సేవ రంగాలలోని వృత్తి అవకాశాలను పరిశోధిస్తారు. జీవితకాలం అంతటా ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు సంబంధించిన కౌన్సెలింగ్ మరియు మానసిక ఆరోగ్య అంశాలను ఈ తరగతి అన్వేషిస్తుంది. విద్యార్థులు రసాయన ఆధారితం యొక్క మానసిక ప్రభావాలు, మానసిక ఆరోగ్య సమస్యలను అధ్యయనం చేస్తారు మరియు కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య నిపుణుల నైతిక మరియు చట్టపరమైన బాధ్యతల గురించిన పరిజ్ఞానాన్ని అన్వయిస్తారు.

మానవ శాస్త్రాలలో ప్రాక్టికమ్ [ఇంటర్న్‌షిప్](2 క్రెడిట్లు)

CAREER TRAINING – LEARNING FOR WORK

ప్రాక్టికమ్ అనేది ఒక విశిష్టమైన అనుభవాన్ని అందిస్తుంది, దీని ద్వారా విద్యార్థులు తరగతి గది బోధనతో పాటు, ఇంటర్న్‌షిప్ ద్వారా నిజమైన వ్యాపార మరియు పారిశ్రామిక కెరీర్ అనుభవాలను పొందే అభ్యసన వాతావరణంలో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు. విద్యార్థులు అధిక డిమాండ్ మరియు అధిక నైపుణ్యం అవసరమయ్యే కెరీర్లను చేపట్టడానికి అవసరమైన విద్యా మరియు వృత్తిపరమైన సన్నద్ధతను పొందుతారు.

సర్టిఫికేషన్ : సామాజిక ఆరోగ్య కార్యకర్త (CHW)

**విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని మిడిల్ స్కూల్‌లో మొదలుపెట్టవచ్చు తద్వారా వారు అధునాతన మార్గంలో ఉంటారు. NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్ 191-193 పేజీలలో మిడిల్ స్కూల్ లో అందించబడే మానవ సేవల కోర్సులను చూడండి.*

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా కుటుంబం మరియు కమ్యూనిటీ సర్వీసెస్ కార్యక్రమం వీడియోను చూడండి!

Information Technology

సమాచార సాంకేతిక పరిజ్ఞానము

- ప్రోగ్రామింగ్ మరియు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి

ప్రోగ్రామింగ్ మరియు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి

పరిశ్రమ ప్రమాణాలతో కూడిన ప్రోగ్రామింగ్ భాషలను ఉపయోగించి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను డిజైన్ చేయడం, కోడ్ చేయడం మరియు పరీక్షించడాన్ని నేర్చుకోవడం ద్వారా ఆలోచనలను వాస్తవ-ప్రపంచ సాంకేతికతగా మార్చడం. నేటి డిజిటల్ ప్రపంచానికి తోడ్పడే యాప్‌లు, గేమ్‌లు మరియు సాధనాలను సృష్టించే నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడం. సీనియర్-స్థాయి విద్యార్థులు పరిశ్రమ నిపుణులతో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకుంటారు లేదా ఒక పెద్ద-స్థాయి ఐటీ ప్రాజెక్టుపై స్వతంత్రంగా పని చేస్తారు.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

కంప్యూటర్ సైన్స్ (1 క్రెడిట్)

TechSmart వారి పైథాన్ ప్రోగ్రామింగ్ బేసిక్స్ కోర్సు 1 లో, ఈ కోర్సు హ్యాండ్స్-ఆన్ కోడింగ్ అనుభవాల ద్వారా విద్యార్థుల సృజనాత్మకతను మరియు ఆవిష్కరణను పెంపొందిస్తుంది. విద్యార్థులు కంప్యుటేషనల్ ఆలోచనా వ్యూహాలను వర్తింపజేసుకుంటూనే, ప్రాథమిక ప్రోగ్రామింగ్, ప్రాజెక్ట్ అభివృద్ధి మరియు డీబగ్గింగ్ నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు. ఈ కోర్సు అధ్యయనాలలో కంప్యూటర్ సైన్స్ I TEKS కు అనుగుణంగా ఉండే భావనలు ఉంటాయి, వాటిలో సీక్వెన్సింగ్, సెలక్షన్, ఇటరేషన్, వేరియబుల్స్, బూలియన్ లాజిక్, డీబగ్గింగ్ మరియు డిజిటల్ పౌరసత్వంలో బాధ్యతాయుతంగా ఉండటం వంటివి ఇమిడి ఉన్నాయి.

కంప్యూటర్ సైన్స్ II (1 క్రెడిట్)

ఈ కోర్సు, TechSmart వారి అడ్వాన్స్‌డ్ పైథాన్ ప్రోగ్రామింగ్ కోర్సు 2 ద్వారా విద్యార్థుల ఉన్నత-స్థాయి కంప్యుటేషనల్ ఆలోచనా సామర్థ్యాన్ని విస్తరిస్తుంది. విద్యార్థులు ప్రాజెక్ట్ అభివృద్ధి నైపుణ్యాలను పటిష్టపరచుకుంటారు మరియు పరిశ్రమ-ఆధారిత ధృవీకరణ మరియు సమన్వయాత్మక సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై దృష్టి సారించి, వృత్తి-కేంద్రీకృత స్కమ్ పద్ధతులను అనువర్తింపజేసుకుంటారు. అధ్యయనాలలో ఆబ్జెక్ట్-ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ (OOP), సంక్లిష్ట డేటా నిర్మాణాలు, ఫైల్ ప్రాసెసింగ్, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ అనువర్తనాలు, అల్గారిథమ్‌లు మరియు సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ సూత్రాలు ఇమిడి ఉంటాయి.

సర్టిఫికేషన్ : సర్టిఫైడ్ ఎంట్రీ-లెవల్ పైథాన్ ప్రోగ్రామర్ (PCEP)

కంప్యూటర్ సైన్స్ III (1 క్రెడిట్)

విద్యార్థులు అధునాతన సాఫ్ట్‌వేర్ అభివృద్ధి మరియు పరిశ్రమ-ఆధారిత పద్ధతులపై దృష్టి సారించి, తమ మునుపటి పరిజ్ఞానాన్ని మరింత వృద్ధి చేసుకుంటారు. విద్యార్థులు అధునాతన అధ్యయనాల ద్వారా తమ ప్రోగ్రామింగ్ నైపుణ్యాన్ని పటిష్టం చేసుకోవడానికి, మరియు తమకు నచ్చిన అదనపు ప్రోగ్రామింగ్ భాషను నేర్చుకోవడానికి గాను పరిశ్రమ-ప్రమాణ IDEలు మరియు అభివృద్ధి సాధనాలను ఉపయోగించుకుంటారు. విద్యార్థులు సమస్య పరిష్కారం, సహకారం మరియు వాస్తవ ప్రపంచ అనువర్తనాన్ని ప్రదర్శించే ఒక క్యాప్‌స్టోన్ ప్రాజెక్టును పూర్తి చేస్తారు.

సర్టిఫికేషన్ : పైథాన్ ప్రోగ్రామింగ్ (PCAP) లో ధృవీకృత అసోసియేట్

సమాచార సాంకేతికతలో ప్రాక్టికమ్ [ఇంటర్న్‌షిప్](2 క్రెడిట్లు)

ఈ ప్రాక్టికమ్ కోర్సులో భాగంగా, పరిశ్రమ నిపుణులతో క్యాంపస్‌లో లేదా క్యాంపస్ వెలుపల ఇంటర్న్‌షిప్ లేదా మెంటర్‌షిప్ ఇమిడి ఉంటుంది. విద్యార్థులు తమ మెంటర్‌తో కలిసి IT లోని ఒక సమస్యను గుర్తించడం, పరిశోధన చేయడం, ఒక పరిష్కారాన్ని రూపొందించడం, వ్యూహాన్ని అభివృద్ధి చేయడం, ఆపై ఆ సమస్యను పరిష్కరించే ఒక ఉత్పత్తి లేదా సేవను డిజైన్ చేయడం వంటివి చేస్తారు. విద్యార్థులు తమ ప్రాజెక్ట్ పోర్ట్‌ఫోలియోను నిపుణుల బృందం ముందు ప్రదర్శిస్తారు.

లేదా

టెక్నాలజీ అనువర్తనాలలో స్వతంత్ర అధ్యయనము (2 క్రెడిట్లు)

టీచర్ మరియు మెంటర్ రూపొందించిన బృహత్తర ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, విద్యార్థులు IT రంగంలోని ఒక అనుకరణ పని వాతావరణంలో పనిచేస్తారు. విద్యార్థులు IT లో ఒక సమస్యను గుర్తించి, దానిపై పరిశోధన చేసి, పరిష్కారాలను రూపొందించి, ఆ సమస్యను పరిష్కరించే ఒక ఉత్పత్తి లేదా సేవను డిజైన్ చేయడానికి కృషి చేస్తారు. అంతిమ సమర్పణలో, నిపుణుల బృందానికి సమర్పించే ఒక ప్రాజెక్ట్ పోర్ట్‌ఫోలియో చేరి ఉంటుంది.

**గమనిక: కంప్యూటర్ సైన్స్ I, II, మరియు III అనేవి English యేతర భాషలకు (LOTE) సంబంధించిన రాష్ట్ర అవసరాలను సంతృప్తి పరుస్తాయి.*



Manufacturing
తయారీ రంగం

- అధునాతన తయారీ రంగం

అధునాతన తయారీ రంగం

ఆధునిక ఉత్పత్తి వాతావరణంలో సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించే రోబోటిక్స్, ఎలక్ట్రికల్ కంట్రోల్స్, న్యూమాటిక్స్ మరియు హైడ్రాలిక్స్ వంటి తయారీ ప్రక్రియలు మరియు సాంకేతికతను నేర్చుకుంటారు. విద్యార్థులు 3D సాఫ్ట్‌వేర్‌తో ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లను రూపొందించడానికి డిజైన్ ప్రక్రియ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, వాటిని అన్వయించుకుంటారు మరియు ఇండస్ట్రీ ధృవీకరణలను పొందుతారు.

సిఫార్సు చేయబడిన కోర్స్ వరుసక్రమం

తయారీరంగ సూత్రాలు (1 క్రెడిట్)

ఈ కోర్సు, సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించే తయారీ ప్రక్రియలు మరియు సాంకేతికతకు ఒక పరిచయం. ఆధునిక తయారీ పద్ధతులను ప్రభావితం చేయడానికి ఉపయోగించే పరికరాలు, సాంకేతికత మరియు ప్రక్రియల గురించి విద్యార్థులు పరిజ్ఞానాన్ని పొందుతారు. బహుళ-వీక్షణ డ్రాయింగులను రూపొందించడానికి మరియు బ్లూప్రింట్ డ్రాయింగులను అర్థం చేసుకోవడానికి స్కెచింగ్ పద్ధతులను నేర్చుకోవడం. OSHA 10-గంటల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకునే అవకాశం విద్యార్థులకు ఉంటుంది.

సర్టిఫికేషన్ : SACA C-101 సర్టిఫైడ్ ఇండస్ట్రీ 4.0 అసోసియేట్ - బేసిక్ ఆపరేషన్స్

తయారీరంగ ఇంజనీరింగ్ సాంకేతికత I (1 క్రెడిట్)

ఉత్పత్తులు, సేవలు మరియు వ్యవస్థల యొక్క అనువర్తనం, రూపకల్పన, ఉత్పత్తి మరియు విశ్లేషణలో, అలాగే వాటిని తయారీ కోసం ఎలా వర్తింపజేస్తారనే విషయంలో విద్యార్థులు పరిజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను పొందుతారు. కోర్స్‌వర్క్ యందు డిజైన్‌లను పూర్తి చేయడానికి CADలో పనిచేయడం, రోబోట్ వ్యవస్థల కోసం ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోల్స్‌ను వ్రాయడం, CNC మెషిన్/లేత్‌ను ఉపయోగించి ఉత్పత్తులను డిజైన్ చేయడం, యాంత్రిక, ద్రవ, ధర్మల్ మరియు విద్యుత్ వ్యవస్థలతో పనిచేయడం వంటివి ఉంటాయి. పారిశ్రామిక ప్రమాణాలు మరియు పరేటో చార్ట్‌ల వాడకం ద్వారా విద్యార్థులు నాణ్యత-నియంత్రణ వ్యవస్థలను అర్థం చేసుకుంటారు.

సర్టిఫికేషన్ : ధృవీకృత సాలిడ్‌వర్క్స్ అసోసియేట్

తయారీరంగ ఇంజనీరింగ్ సాంకేతికత II (1 క్రెడిట్)


విద్యార్థులు విద్యుత్ నియంత్రణలు మరియు న్యూమాటిక్ లేదా హైడ్రాలిక్స్ పరికరాలను ఉపయోగించి వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి, రోబోట్ వ్యవస్థల కోసం ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోల్స్ లోని సమస్యలను పరిష్కరించడానికి మరియు CNC యంత్రం/లేత్‌పై ఒక ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి అవసరమైన జ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను పటిష్టం చేసుకుంటారు, అన్వయించుకుంటారు మరియు బదిలీ చేసుకుంటారు. కోర్స్‌వర్క్ యందు గణిత సంబంధాలను విశ్లేషించడం, ఆలోచనల్ని తెలియజేయడం మరియు గణిత ఆలోచనలు/వాదనలను సమర్థించడం వంటివి ఉంటాయి.

తయారీరంగంలో ప్రాక్టికమ్ (2 క్రెడిట్లు)

గడచిన కోర్సులలో ఆర్జించిన పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను ఆచరణాత్మకంగా అన్వయింపజేసుకోవడానికి ఈ కోర్సు రూపొందించబడింది. విద్యార్థులు తమ టీచర్ మరియు మెంటర్ తో కలిసి ఒక పెద్ద ప్రాజెక్టును ప్లాన్ చేస్తూ, ముడి పదార్థాలను అంతిమ ఉత్పత్తులుగా మార్చే ప్రక్రియను ప్రణాళిక చేయడం, నిర్వహించడం మరియు అమలు చేయడం ద్వారా తమ పరిజ్ఞానం ఇంకా నైపుణ్యాలను ప్రదర్శించే ఒక ప్రొఫెషనల్ పోర్ట్‌ఫోలియోను నిర్మించుకోవడానికి కృషి చేస్తారు.

మరింత తెలుసుకోవడానికి YouTube పై అధునాతన తయారీ రంగం కార్యక్రమం వీడియోను చూడండి!





Transportation, Distribution, and Logistics

రవాణా, పంపిణీ మరియు లాజిస్టిక్స్

- విమానయానం మరియు ఏరోనాటిక్స్ అకాడమీ
- 2027 లో ప్రారంభం: రవాణా, ఆటోమేషన్ మరియు లాజిస్టిక్స్ అకాడమీ

విమానయానం మరియు ఏరోనాటిక్స్ అకాడమీ

V.R. ఈటస్ హై స్కూల్ వద్ద నెలకొల్పబడింది

విమానయాన సూత్రాలు మరియు శాస్త్రాన్ని అధ్యయనం, అలాగే ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (FAA) ప్రమాణాలపై దృష్టి సారింపుతో ఆధునిక సైనిక మరియు వాణిజ్య విమానయాన రంగాలలోని గతిశీల అంశాల అన్వేషణ. ఎగువ-స్థాయి విద్యార్థులు ఏవియేషన్ నిర్వహణ, డ్రోన్ ఆపరేషన్ లేదా ప్రైవేట్ పైలటింగ్‌లలో ఒక ట్రాక్‌ను ఎంచుకుంటారు.

అకాడమీ ట్రాక్స్ మరియు కోర్సు క్రమాలు

CAREER AWARENESS – LEARNING ABOUT WORK

ఏరోస్పేస్ మరియు ఏవియేషన్ కు పరిచయం
[1 HS క్రెడిట్]

CAREER AWARENESS – LEARNING ABOUT WORK

ఎయిర్‌క్రాఫ్ట్ టెక్నాలజీకి పరిచయం
[1 HS క్రెడిట్]

విమానయాన నిర్వహణ	ఏవియేషన్ విమానం: మానవరహిత పైలట్ (డ్రోన్స్)	ఏవియేషన్ విమానం: మానవసహిత పైలట్
CAREER PREPARATION – LEARNING THROUGH WORK **ల్యాబ్‌తో ఎయిర్‌క్రాఫ్ట్ ఎయిర్‌ఫ్రేమ్ టెక్నాలజీ [3 HS క్రెడిట్లు/డ్యూయల్ క్రెడిట్]**	**మానవరహిత వైమానిక వాహనాలకు పరిచయం [1 HS క్రెడిట్]**	**ఏవియేషన్ గ్రౌండ్ స్కూల్ [1 HS క్రెడిట్]**
CAREER TRAINING – LEARNING FOR WORK **ల్యాబ్‌తో ఎయిర్‌క్రాఫ్ట్ పవర్‌ప్లాంట్ టెక్నాలజీ [3 HS క్రెడిట్లు/డ్యూయల్ క్రెడిట్]**	**రవాణా వ్యవస్థలలో ప్రాక్టికమ్ [2 HS క్రెడిట్లు]**	**రవాణా వ్యవస్థలలో ప్రాక్టికమ్/ పొడిగించబడిన ప్రాక్టికమ్ [సిమ్యులేటర్: 2 HS క్రెడిట్లు; TCC: 3 HS క్రెడిట్లు/డ్యూయల్ క్రెడిట్]**

ధృవీకరణలు: ప్రోగ్రామ్‌ను బట్టి మారేవి - FAA ప్రైవేట్ పైలట్, FAA చిన్న మానవరహిత విమానం, FAA AMT-జనరల్. అదనపు అధునాతన ధృవీకరణలు ఒక్కో విద్యార్థికీ అందుబాటులో ఉంటాయి.

**TCC నార్త్‌వెస్ట్ క్యాంపస్ యందు తీసుకోబడిన డ్యూయల్ క్రెడిట్ కోర్సులు. * NISD అకడమిక్ ప్లానింగ్ గైడ్, 203-212 పేజీలలో వివరాలు, అదనపు అవకాశాలు మరియు పొడిగించబడిన కోర్సు ఎంపికలను చూడండి.*

మరింత తెలుసుకోవడానికి YouTube పై మా ఏవియేషన్ మరియు ఏరోనాటిక్స్ అకాడమీ వీడియోను చూడండి!



రవాణా, ఆటోమేషన్ మరియు లాజిస్టిక్స్ అకాడమీ

డేవిస్ హై స్కూల్ లో 2027 శరత్కాలంలో ప్రారంభం

ఈ కొత్త అకాడమీ రవాణా, ఆటోమేషన్ మరియు లాజిస్టిక్స్ రంగాలలో అధిక డిమాండ్ ఉన్న ఉద్యోగాలకు విద్యార్థులను తయారు చేస్తుంది. ప్రపంచ లాజిస్టిక్స్ కేంద్రంగా ఈ ప్రాంతానికి ఉన్న బలాన్ని ఆధారంగా చేసుకుని దీనిని నిర్మించడం వల్ల, విద్యార్థులు ఆటోమోటివ్ టెక్నాలజీలు, డీజిల్ మెకానిక్స్, ఆటోమేషన్, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ మరియు సప్లై చైన్ కార్యకలాపాలలో ప్రత్యక్ష అనుభవాన్ని సాధిస్తారు.

ఆటోమోటివ్ మరియు డీజిల్ బేలు, ప్రోగ్రామింగ్ ల్యాబ్‌లు, మరియు అధునాతన ఆటోమేషన్ మరియు లాజిస్టిక్స్ టెక్నాలజీలతో సమృద్ధమైన ఒక వినూత్న మేకర్‌స్పేస్‌తో సహా అత్యాధునిక సౌకర్యాలలో విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ పాఠ్యప్రణాళిక పరిశ్రమ-ప్రమాణ ప్రక్రియలు, భద్రతా విధానాలు, మరియు ఎలక్ట్రిక్, హైబ్రిడ్, మరియు అటానమస్ వాహనాల వంటి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇస్తుంది.

ACADEMY కోర్స్ వరుసక్రమాలు

CAREER AWARENESS – LEARNING ABOUT WORK	CAREER EXPLORATION – LEARNING ABOUT WORK	CAREER PREPARATION – LEARNING THROUGH WORK	CAREER TRAINING – LEARNING FOR WORK
9వ గ్రేడ్ రవాణా కోర్సు సూత్రాలు* [1 క్రెడిట్]	10వ గ్రేడ్ ఆటోమోటివ్ కోర్స్* [2 క్రెడిట్లు]	11వ గ్రేడ్ ఆటోమోటివ్ కోర్స్* [2 క్రెడిట్లు]	12వ గ్రేడ్ ఆటోమోటివ్ కోర్స్* [2 క్రెడిట్లు]

**2026-2027 విద్యా సంవత్సరం మరియు తదుపరి సంవత్సరాలలో NISD ధర్మకర్తల మండలిచే స్వీకరించబడాల్సి ఉంది.*

ధృవీకరణలు: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఆటోమోటివ్ సర్వీస్ ఎక్సలెన్స్ (ASE) నుండి వివిధ రకాల పరిశ్రమ-ఆధారిత ధృవీకరణలు అందించబడతాయి.

మరింత తెలుసుకోవడానికి మా వెబ్‌సైట్ www.nisdcte@nisdtx.org/academies ని సందర్శించండి!



పరిశ్రమ-ఆధారిత ధృవీకరణ పత్రాలు

నార్త్‌వెస్ట్ ISD హై స్కూల్ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో 7,600కు పైగా ఇండస్ట్రీ ధృవీకరణలను సాధించుకున్నారు. పరిశ్రమ ప్రమాణాలకు అనువుగా ఉండే ఈ ధృవీకరణలు, విద్యార్థులు తమ CTE కోర్సుల ద్వారా పొందిన నైపుణ్యాలను మరియు పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తాయి — తద్వారా వారికి ఉద్యోగ రంగంలో మరియు ఇతర రంగాలలో పోటీతత్వపు అవకాశాన్ని అందిస్తాయి.

వ్యవసాయం, ఆహారం మరియు సహజ వనరులు

- AWS సర్టిఫైడ్ D9.1 షీట్ మెటల్ వెల్డర్
- BASF మొక్కల శాస్త్రము
- ధృవీకృత వెటరినరీ అసిస్టెంట్, లెవెల్ 1
- జంతు శాస్త్రానికి సంబంధించి ఎలాంకో ప్రాథమికాంశాలు
- ఎలాంకో పశువైద్య సంబంధిత వినియోగాలు
- టెక్సాస్ స్టేట్ ఫ్లోరిస్ట్స్ అసోసియేషన్ నాలెడ్జ్ బేస్ లెవెల్ 1 మరియు లెవెల్ 2

ఆర్కిటెక్చర్ మరియు నిర్మాణం

- ఆటోడెస్క్ ఆటోక్యాడ్ మరియు రివిట్ ధృవీకృత వాడుకదారు
- నేషనల్ సెంటర్ ఫర్ కన్స్ట్రక్షన్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (NCCER) కోర్

కళలు, ఆడియో/వీడియో టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్లు

- అడోబ్ ఫోటోషాప్, ఇలస్ట్రేటర్, InDesign, మరియు ప్రీమియర్ ప్రో

వ్యాపారం, మార్కెటింగ్ మరియు ఫైనాన్స్

- ఎంట్రెప్రెన్యూర్‌షిప్ మరియు చిన్న బిజినెస్ (ESB)
- మైక్రోసాఫ్ట్ ఆఫీస్: ఎక్సెల్, పవర్ పాయింట్ మరియు వర్డ్
- వృత్తినైపుణ్యమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు (CCS)

చదువు మరియు శిక్షణ

- తొలి బాల్యపు విద్య యందు AAFCS ప్రీ-PAC
- శిశు అభివృద్ధి సహాయకుడు
- విద్యా సహాయకుడు 1

ఇంజనీరింగ్

- ఆటోడెస్క్ ఆటోక్యాడ్, ఫ్యూజన్ 360, మరియు రివిట్ ధృవీకృత వాడుకదారు
- సర్టిఫైడ్ ఎంట్రీ-లెవల్ పైథాన్ ప్రోగ్రామర్ (PCEP)
- ధృవీకృత సాలిడ్‌వర్క్స్ అసోసియేట్

హెల్త్ సైన్స్

- BACE (బయోటెక్నాలజీ ఆప్టిట్యూడ్ మరియు కాంపిటెన్సీ పరీక్ష)
- ధృవీకృత EKG టెక్నీషియన్
- ధృవీకృత EMT (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్)
- ధృవీకృత CMA (క్లినికల్ మెడికల్ అసిస్టెంట్)

ఆతిథ్యం మరియు పర్యాటకం

- ధృవీకృత ఫండమెంటల్స్ కుక్ - అమెరికన్ క్యులినరీ ఫెడరేషన్
- పాకశాస్త్ర కళల స్థాయి 1 సర్టిఫికెట్
- ServSafe ఫుడ్ హ్యాండ్లర్ మరియు మేనేజర్

మానవ సేవలు

- సామాజిక ఆరోగ్య కార్యకర్త
- టెక్సాస్ కాస్మోటాలజీ ఆపరేటర్ లైసెన్స్
- టెక్సాస్ క్లాస్ B బార్బరింగ్ లైసెన్స్

సమాచార సాంకేతిక పరిజ్ఞానము

- సర్టిఫైడ్ ఎంట్రీ-లెవల్ పైథాన్ ప్రోగ్రామర్ (PCEP)
- పైథాన్ ప్రోగ్రామింగ్ (PCAP) లో ధృవీకృత అసోసియేట్

తయారీ రంగం

- ధృవీకృత సాలిడ్‌వర్క్స్ అసోసియేట్
- SACA C-101 సర్టిఫైడ్ ఇండస్ట్రీ 4.0 అసోసియేట్ - బేసిక్ ఆపరేషన్స్

రవాణా, పంపిణీ మరియు లాజిస్టిక్స్

- FAA AMT-జనరల్ (ఏవియేషన్ మెయింటెనెన్స్ టెక్నీషియన్)
- FAA చిన్న మానవరహిత విమానం (భాగం 107)
- FAA ప్రైవేట్ పైలట్ లైసెన్స్

**గమనిక: ధృవీకరణ ఐచ్ఛికాలు ప్రతి కోర్సుకు నిర్దిష్టమైనవి మరియు CTE ప్రోగ్రామ్ పాఠ్యప్రణాళికలో భాగంగా పొందుపరచబడి ఉంటాయి.*

మా 2025-2026 ఇంటర్న్‌షిప్ భాగస్వాములందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు!

ఇంటర్న్‌షిప్ అవకాశాల గురించి మరింత తెలుసుకోవడానికి YouTube పై మా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ వీడియోను చూడండి!



Northwest INDEPENDENT SCHOOL DISTRICT

NISD స్టూడెంట్ ఇంటెర్న్‌షిప్ ప్రాయోజితులు

తొలి అభ్యసనం మరియు బోధన & శిక్షణ స్కూళ్ళు

Adams Middle
Beck Elementary
Berkshire Elementary
Chisholm Trail Middle
Curtis Elementary
Granger Elementary
Haslet Elementary
Hatfield Elementary
Justin Elementary
Lakeview Elementary
Love Elementary
Medlin Middle
Nance Elementary
Pike Middle
Prairie View Elementary
Roanoke Elementary
Schluter Elementary
Sendera Ranch Elementary
Tidwell Middle
Wilson Middle
Worthington Middle

హెల్త్ సైన్స్ క్యాంపస్ క్లినిక్‌లు

Adams Middle
Beck Elementary
Berkshire Elementary
Carter Elementary
Chisholm Trail Middle
Cox Elementary
Curtis Elementary
Daniel Elementary
Granger Elementary
Haslet Elementary
Hatfield Elementary
Hughes Elementary
JC Thompson Elementary
Justin Elementary
Lakeview Elementary
Lance Thompson Elementary
Love Elementary
Medlin Middle
Nance Elementary
Perrin Elementary
Peterson Elementary
Pike Middle
Praire View Elementary
Roanoke Elementary
Schluter Elementary
Sendera Ranch Elementary
Seven Hills Elementary
Thompson Elementary
Tidwell Middle
Wilson Middle
Worthington Middle

క్యాంపస్-ఆధారిత స్టూడెంట్ ఎంటర్‌ప్రైజెస్

BYRON BISTRO
★ BYRON NELSON ★ BOBCAT DESIGNS
BYRON BLOOMS
COSMETOLOGY ACADEMY NISD CTE
EATON FLORAL EXPRESSIONS
EATON METAL DESIGNS
EATON Pet Spa
NORTHWEST TEXAN INK
NORTHWEST TEXAN DESIGNS
TEXAN FLOWERS
TEXAN Pet Spa

NORTHWEST ISD Career & Technical Education

మరింత సమాచారం కావాలా?

మా వెబ్‌సైట్ సందర్శించండి www.nisdtx.org/cte

సోషల్ మీడియాపై మమ్మల్ని అనుసరించండి

NISD CTE @nisdcte @nisdcte NISD CTE

ఈ చిరుపుస్తకం యొక్క అనువాదిత PDF లను చూడడానికి QR కోడ్ స్కాన్ చేయండి

నార్త్‌వెస్ట్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ కెరీర్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ వివక్షత రహిత నోటీసు

వ్యవసాయం, ఆహారం & సహజ వనరులు, ఆర్కిటెక్చర్ & నిర్మాణం, కళలు, ఏ/వి టెక్నాలజీ & కమ్యూనికేషన్స్, వ్యాపారం, మార్కెటింగ్ & ఫైనాన్స్, విద్య & శిక్షణ, ఆరోగ్య శాస్త్రం, హాస్పిటాలిటీ & టూరిజం, మానవ సేవలు, తయారీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, STEM, మరియు రవాణా, పంపిణీ & లాజిస్టిక్స్ రంగాలలో నార్త్‌వెస్ట్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ వృత్తి మరియు సాంకేతిక విద్యా కార్యక్రమాలను అందిస్తుంది. ఈ కార్యక్రమాలకు ప్రవేశం అన్ని మార్గాలకు ఓపెన్ ఎన్‌రోల్‌మెంట్ ఆధారితంగా ఉంటుంది. ఎంపిక చేసుకునే పాఠశాల అకాడమీలకు అదనపు అభ్యర్థనలు అవసరమవుతాయి.

తన వృత్తిపరమైన కార్యక్రమాలు, సేవలు లేదా కార్యకలాపాలలో జాతి, వర్ణం, జాతీయ జన్మ మూలము, లింగం లేదా వైకల్యం ఆధారంగా వివక్ష చూపకూడదనేది నార్త్‌వెస్ట్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విధానముగా ఉంది, మరియు సవరించబడినట్లుగా 1964 పౌర హక్కుల చట్టం టైటిల్ VI; 1972 విద్యా సవరణల హక్కు చట్టం యొక్క టైటిల్ IX; మరియు సవరించబడినట్లుగా 1973 పునరావాస చట్టం యొక్క సెక్షన్ 504 చే ఆవశ్యకమైన విధంగా బాలుర స్కౌట్స్ మరియు ఇతర హోదా కల యువజన సమూహాలకు సమాన ప్రాప్యతను అందిస్తుంది.

సవరించబడినట్లుగా 1964 పౌర హక్కుల చట్టం టైటిల్ VI; 1972 విద్యా సవరణల హక్కు చట్టం IX; సవరించబడిన విధంగా 1975 వయస్సు వివక్షా చట్టము; మరియు 1973 పునరావాస చట్టం యొక్క సెక్షన్ 504 చే ఆవశ్యకమైన విధంగా తన ఉద్యోగనియామక ఆచరణలలో జాతి, వర్ణం, జాతీయ జన్మ మూలము, లింగము, వైకల్యం లేదా వయస్సు ఆధారంగా వివక్ష చూపకూడదనేది నార్త్‌వెస్ట్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విధానముగా ఉంది.

అన్ని విధాల విద్యా మరియు వృత్తిశిక్షణా కార్యక్రమాలలో చేర్చుకోవడానికి మరియు పాల్గొనడానికి English భాషా నైపుణ్యాల లేమి అనేది అడ్డంకి కాకుండా ఉండేలా భరోసా ఇవ్వడానికి నార్త్‌వెస్ట్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ తగిన చర్యలను తీసుకుంటుంది.

వ్యక్తులు తమ ఆందోళనలు లేదా ప్రశ్నలను వీరికి నివేదించవచ్చు: Title IX to Cynthia Hollis , Executive Director of Student Affairs and Title IX Coordinator, 2001 Texan Dr. Justin, TX 76247, (817)215-0567, cynthia.hollis@nisdtx.org. వ్యక్తులు తమ ఆందోళనలు లేదా ప్రశ్నలను ఈ క్రింది వారికి నివేదించవచ్చు: ADA/Section 504 to Lilia Vasquez, 504/At Risk Coordinator, 2001 Texan Dr. Justin, TX 76247, (817)698-1067, lilia.vasquez@nisdtx.org. డిస్ట్రిక్ట్ వివక్షతా రహిత నోటీసు ఇక్కడ నెలకొని ఉంది: https://www.nisdtx.org/about-nisd/student-affairs.

NORTHWEST ISD
Career & Technical Education

PO Box 77070 | Fort Worth, TX 76177

nisdtx.org/cte | 817-215-0000